కావలెను
విశాఖ సమాచారమ్
తెలుగు దినపత్రిక
కార్యాలయం నందు పని చేయుటకు
డిటిపి ఆపరేటర్ కావలెను.
సెల్: 9393949345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 68 విశాఖపట్నం, 19 డిశంబరు 2023 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## అవినీతి, అక్రమ వైసిపి పాలనను అంతమొందించాలి : పురందేశ్వరి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** అవినీతి, అక్రమ వైయస్ఆర్‌పార్టీ పాలనను అంతమొందించాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు దగ్గుబాటి పురందేశ్వరి ధ్వజమెత్తారు. పార్వతీపురం మండలం అడ్డపుశీల గ్రామంలో టిడ్కో ఇళ్ళను సోమవారం పురందేశ్వరి పరిశీలించారు. టిడ్కో ఇళ్ళ ప్రాంతంలో నిషేధిత ప్రాంతంగా బోర్డు ఉండడాన్ని పురందేశ్వరి చూసిన వెంటనే అక్కడ ఉన్న హౌసింగ్ అధికారిని నిలదీశారు. మీ ఉద్దేశ్యం ఏమిటి? ఇలాంటి బోర్డులు ఇక్కడ ఏర్పాటు చేయడం ఏంటి? అంటూ తీవ్ర స్వరంతో ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిడ్కో ఇళ్ళకు సొమ్ములు కట్టించుకుని టిడ్కో ఇళ్ళను ఇవ్వక, కనీసం ఇల్లు కట్టుకోవడానికి జాగా ఇవ్వలేదని బాధితులు హౌసింగ్ అధికారి ముందు బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరికి ఫిర్యాదు చేయడంతో ఆమె చలించిపోయారు. పేదల పట్ల మీ నిర్వాకం ఇదా అంటూ వైసీపీ ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తంచేశారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో ప్రజల పక్షాన రాజీలేని పోరాటం బిజెపి మాత్రమే చేస్తోంది. పంచాయతీల నిధుల దగ్గర నుంచి ఇసుక, లిక్కర్ మాఫియాపై కూడా పోరాటం బిజెపి మాత్రమే చేస్తోంది అని అనారు. కొందరు పాత్రికేయులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా బెయిల్ పైన ఉన్న విజయసాయిరెడ్డి పై చీఫ్ జస్టిస్‌కు లిఖిత పూర్వకంగా తెలియ చేయడం జరిగిందన్నారు. కార్యకర్తలు మనోభావాలు తెలుసుకోవడం కోసం పర్యటన చేస్తున్నా, పార్టీని బలోపేతం చేయడంతో పాటు రాజకీయ. అంశాల పై పార్టీ వైఖరిని ప్రజలకు వివరిస్తామన్నారు. 19 జిల్లాలలో పర్యటన పూర్తి చేయడం జరిగింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సహకారంతో రాష్ట్రంలో అభివృద్ధి ఎన్నికల సన్నద్ధతకు సిద్ధంగా ఉండాలి. అక్షర క్రమంలోనే కాదు అభివృద్ధిలో ముందుండాలని కేంద్ర సహకారంతో మాత్రమే అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రతి జిల్లాలో కేంద్రం నుండి నిధులు విడుదల చేసి అభివృద్ధి చేయడం జరిగింది అని తెలిపారు. టిడ్కో ఇళ్ళు 2018లో ప్రారంభం చేసి 2020 నాటికి పూర్తి చేయలేదన్నారు. ప్రస్తుతం ఇళ్ళు ఇచ్చే పరిస్థితి లేదు. రోడ్లు దారుణంగా ఉన్నాయి, స్థానికులు ఫిర్యాదు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏం (మిగతా 2లో)

## ఏపీలోని వైద్య రంగ సంస్కరణలు దేశానికే ఆదర్శం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చేపడుతున్న వైద్య రంగ సంస్కరణలు యావత్తు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ పేర్కొన్నారు. రూ.25 లక్షల వరకు ఆరోగ్యశ్రీ వ్యయ పరిమితి పెంపు వైద్య రంగంలో ఒక మైలురాయిగా నిలుస్తుందని, ఈ నిర్ణయం హర్షణీయమని అన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలకు మెరుగైన ఉచిత కార్పొరేట్ వైద్యం అందించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటోందని, దానిలో భాగంగానే వ్యయ పరిమితి పెంచిందని, కొత్త ఫీచర్లతో కూడిన స్మార్ట్ కార్డు, ఆరోగ్యశ్రీ యాప్ను అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా అమలు చేయని పథకాలు అమలు చేస్తూ అన్ని వర్గాల సంక్షేమానికి అహర్నిశలూ శ్రమిస్తూ పేదల పక్షపాతిగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిలుస్తున్నారని కొని యాడారు. పేదల సంక్షేమం ఆరోగ్యమే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వ పాలన సాగుతోందని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

డా.వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద రూ.25 లక్షల వరకు వ్యయ పరిమితి పెంపు, ఆరోగ్యశ్రీ యాప్ డౌన్లోడ్, కొత్త ఫీచర్లతో కూడిన ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి సోమవారం ప్రారంభించారు. విశాఖపట్టణం కలెక్టరేట్ నుంచి స్థానిక ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్, ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి మంత్రి గుడివాడ అమర్నాథ్ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమానికి, ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలను వివరించారు.

**జగనన్న ఆరోగ్య సురక్ష రెండో దశకు ఏర్పాట్లు**

జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమాన్ని జనవరి, 1 నుంచి జిల్లా వ్యాప్తంగా ప్రారంభించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ డా॥ ఎ. మల్లిఖార్జున రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డికి వివరించారు. జిల్లాలో 607 సచివాలయాలు ఉండగా, అందులో 551 వార్డు, 56 గ్రామ సచివాలయాలు ఉన్నట్లు చెప్పారు. వార్డు పరిధిలో ప్రతి బుధ, గురువారాల్లో రెండు వైద్య శిబిరాల వంతున వారానికి 22 క్యాంపులు చొప్పున 26 వారాల్లో పూర్తి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. నాలుగు మండలాల పరిధిలోని 56 గ్రామ సచివాలయాలకు గాను ప్రతి మంగళవారం ఒక (మిగతా 2లో)

## విశాఖ శారదాపీఠంలో సుబ్రహ్మణ్య షష్ఠి వేడుకలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ శ్రీ శారదా పీఠంలో సుబ్రహ్మణ్య షష్ఠి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉదయం నుంచి ఉత్సవాలలో పాల్గొనేందుకు భక్తులు పెద్ద ఎత్తున పీఠానికి తరలి వచ్చారు. సంప్రదాయం మేరకు సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రీతికరమైన పాల కావిడిని ఊరేగించారు. అనంతరం (మిగతా 2లో)

## కర్ణాటకలో చాపకింద నీరులా కోవిడ్ - అడ్వైజరీ జారీ

రెండు సంవత్సరాల పాటు ప్రపంచ దేశాలను వణికించిన కరోనా వైరస్ మహమ్మారి మళ్లీ కోరలు చాస్తోంది. క్రమంగా విజృంభిస్తోంది. కోవిడ్ 19 కొత్త వేరియంట్ జేఎన్.1 ఇప్పటికే కేరళలో తిష్టవేసింది. 79 సంవత్సరాల వృద్ధురాలు ఒకరు ఈ కొత్త వేరియంట్ బారిన పడి మరణించారు.

ఇతర రాష్ట్రాల్లోనూ కొత్త కోవిడ్ పాజిటివ్ కేసులు పుట్టుకొస్తోన్నాయి. ఒక్కరోజే దేశ వ్యాప్తంగా 335 కరోనా వైరస్ కేసులు నమోదయ్యాయి. ఇప్పటివరకు ఆరుగురు మరణించారు. కేరళలో అయిదు కోవిడ్ మరణాలు సంభవించాయి. ఉత్తరప్రదేశ్‌లో ఒకరు కోవిడ్ బలి అయ్యారు.

కేరళలో కొత్త కేసులు నమోదువుతున్న నేపథ్యంలో పొరుగునే ఉన్న కర్ణాటక అప్రమత్తం అయింది. హెల్త్ అడ్వైజరీని జారీ చేసింది. చలి తీవ్రత పెరుగుతూండటం, ఉష్ణోగ్రత కనిష్ఠ స్థాయికి పడిపోతోండటంతో సీజనల్ వ్యాధులు మరింత వ్యాప్తి చెందే అవకాశం ఉందని సూచించింది. ఎలాంటి అనారోగ్యకర సమస్యలు తలెత్తినా సొంత (మిగతా 2లో)



## నగరంలో రోడ్లు, కూడళ్ళ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహావిశాఖ నగర పాలక సంస్థ పరిధిలో చేపట్టిన పలు రోడ్లు, కూడళ్ళ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన జోన్ 5లో గల అక్కయ్యపాలెం, గిరి ప్రదక్షిణ రోడ్డు, సీతమ్మధార - సత్యం జంక్షన్ రోడ్డులో జరుగుతున్న పనులను ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు.

ముందుగా కమిషనర్ జోన్ 5 పరిధిలో గల దొండపర్తి జంక్షన్ నుండి అక్కయ్యపాలెం మీదుగా నేషనల్ హైవే వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ, కాలువలు, ఫుట్పాత్ల నిర్మాణం, సెంటర్ మీడియన్, అక్కయ్యపాలెం 80 అడుగుల రోడ్డు వద్ద కూడలి అభివృద్ధి పనులను పరిశీలించి, పనులు మందకొడిగా సాగుతున్నాయని, త్వరితగతిన పూర్తి చేసి డిసెంబర్ 31వ తేదీ నాటికి అందుబాటులోకి తీసుకురావాలని, రోడ్డుకు అడ్డంగా ఉన్న పలు విద్యుత్ స్తంభాలను మార్చివేసి అవసరమైన చోట ఏర్పాటు చేయాలని, ఆక్రమణలు ఉన్న చోట వెంటనే తొలగించాలని పర్యవేక్షక ఇంజనీర్ వేణుగోపాల్‌కు, ఏసిపి రామకృష్ణకు కమిషనర్ ఆదేశించారు.

అనంతరం మద్రిపాలెం జంక్షన్ మారియట్ హోటల్ నుండి మాధవధార, మురళి నగర్ మీదుగా సీతమ్మధార అల్లూరి సీతారామరాజు (మిగతా 2లో)

## గంజాయి రవాణాకు సరికొత్త పంథా

### ఏజెన్సీ టు ముంబై వయా విశాఖ



గంజాయి స్మగ్లర్లు రూటు మార్చారు ఒకేసారి ఎక్కువ మొత్తంలో తీసుకెళ్తే పట్టుబడతానేమోనన్న నెపంతో ఇప్పుడు స్టాక్ పాయింట్లు పెట్టుకొని మరీ స్మగ్లింగ్ చేసేస్తున్నారు. అందుకోసం విశాఖ సిటీనే కేంద్రంగా ఎంచుకున్నారు. అద్దె ఇళ్లనే టార్గెట్ చేస్తున్నారు. మూడో కంటికి తెలియకుండా కొరియర్ బాయ్స్‌లా అనుకున్న టైంలో సరిహద్దులు దాటించేస్తున్నారు. 'ఏజెన్సీ టు ముంబై వయా విశాఖ' సాగుతోంది ఇలా. విశాఖ నడి బొడ్డున అది ఓ చిన్న కాలనీ. పేరు అచ్చమ్మ పేట కాలనీ. గోకుల్ థియేటర్ సమీపంలో. అక్కడ నివసించేది పేద, మధ్య తరగతి కుటుంబాలే. కానీ ఇక్కడున్న అద్దె ఇళ్లను టార్గెట్ చేస్తున్నాయి కొన్ని ముఠాలు. ఎవరికీ అనుమానం రాకుండా కూలీల పేరుతో అద్దెకు దిగి, గంజాయి దందా సాగించేస్తున్నారు. ఏజెన్సీ నుంచి కొంతమంది, వాళ్లతో లింక్‌అప్ అయిన ఇతర రాష్ట్రాలకు చెందిన మరి కొంతమంది బస చేస్తారు. ఆ తర్వాత కొన్ని రోజులకు వారి పని ప్రారంభిస్తున్నారు.

**అద్దెకు దిగిన తర్వాత**

విశాఖలో అద్దెల కోసం అని వచ్చి (మిగతా 2లో)



## వచన కవితా విభాగంలో పురస్కారం అందుకున్న కవి డా॥ జొన్నకూటి



తాళ్లపూడి, (విశాఖ సమాచారమ్): మండలంలోని పైడిమెట్ట గ్రామానికి చెందిన కవి, రచయిత డా॥ జొన్నకూటి ప్రమోద్ శ్రీ శ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాలలో పురస్కారం అందుకున్నారు. తాడేపల్లి గూడెంలో జరిగిన ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాలలో భాగంగా జరిగిన కవి సమ్మేళనంలో సుమారుగా ఐదు రాష్ట్రాల నుండి 1200 మంది కవులు పాల్గొన్నారు. వచన కవితా విభాగంలో 'అమ్మ భాష కమ్మదనం' అంటూ కవితా గానం చేసిన ప్రమోద్ కుమార్, శ్రీ శ్రీ కళా వేదిక జాతీయ అద్యక్షులు డా॥ కత్తిమండ ప్రతాప్, కన్వీనర్ కొల్లి రమావతి, చెట్టి లలితల చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకున్నారు.

## అర్చకులు మేకా భగవాన్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా సుబ్రహ్మణ్య షష్టి



యలమంచిలి, (విశాఖ సమాచారమ్): పట్టణంలోని కొత్తపేటలో గల రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో కొలువుతీరిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి పూజ వేడుకలు సోమవారం శిష్టా బుజ్జి, మేకా వంశీ, మేకా భగవాన్ శర్మల వేద మంత్రోచ్చారణలనడుమ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయాన్నే భక్తాదుల తాకిడితో ఆలయం కలకలలాడిందని, భక్తుల పేరిటన ప్రత్యేక పూజలతో పాటు పాలాభిషేకము, పుష్పాభిషేకము, నాగ హారతి, నివేదన తదితర కార్యక్రమాలు, సాయంత్రం స్వామి వారి కళ్యాణం వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు సోమయాజుల రాము, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కోమిర సచివాలయం వద్ద మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం



రావికమతం, (విశాఖ సమాచారమ్): మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని మండలంలో కొమీర సచివాలయం వద్ద శుక్రవారం నిర్వహించారు. సచివాలయం పరిధిలో గత నాలుగు ఏళ్ల నుంచి పలు రకాల పథకాలకు ఖర్చు చేసిన వివరాల డిస్ప్లే బోర్డును కొమిర, కవగుంట, సర్పంచులు గొర్లె రవికుమార్, దాసరి సూర్యకుమారి, సచివాలయ కన్వీనర్ దాసరి వరహాలు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం జగన్ పాదయాత్రలో చెప్పినవి, చెప్పనవి మేనిఫెస్టోలో పొందుపరిచిన నవరత్నాలను, పూర్తిస్థాయిలో అమలు చేయడం జరిగిందని వారు తెలిపారు. అలాగే ఈ సభలో సచివాలయ పరిధిలోగల కవగుంట, కేబీపీ అగ్రహారం, కొమిర గ్రామ పంచాయితీల ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి పథకాలను డిబిటి, నాన్ డిబిటి ద్వారా అందించిన ఆర్థిక సహాయాన్ని ప్రజలకు విపులంగా తెలియజేయడం జరిగింది అన్నారు. సచివాలయ పరిధిలో అమ్మఒడి, రైతు భరోసా, విద్యా దీవెన, విద్యా వసతి, ఆరోగ్య శ్రీ, వాహన మిత్ర, చేయూత, చేదోడు, పెన్షన్ కానుక, గోరుముద్ద, విద్యా కానుక, నాడు నేడు, ఆర్ బి కే, హెల్త్ క్లినిక్, సచివాలయాలు, సున్నా వడ్డీ, విద్యా వసతి, కంటి వెలుగు, కాపు నేస్తం, నేతన్న నేస్తం, మొదలగు అనేక రకాల పథకాలు ప్రవేశపెట్టిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. ఎక్కడ ఎటువంటి అవినీతికి తావు లేకుండా కులమాత వర్గ బేధాలు లేకుండా అర్హతే ప్రామాణికంగా తీసుకొని అందరికీ అన్ని రకాల పథకాలు అందించడం జరిగింది అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రామయ్య, స్వామి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్స్ పలువురు పాల్గొన్నారు.

## పౌష్టికాహారమందించాలనే అంగన్వాడీలు తెరుస్తున్నాం



యలమంచిలి, (విశాఖ సమాచారమ్): రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న అంగన్వాడి వర్కర్లు, హెల్పర్ల ధర్నా కారణంగా గత కొన్ని రోజులుగా మూతపడ్డ అంగన్వాడీ కేంద్రాలను రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో స్థానిక రెవెన్యూ, సచివాలయ సిబ్బందితో తెరిపిస్తున్నారు. ఈ నేపథ్యంలో యలమంచిలి మండలం కృష్ణాపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ వర్రె నూకినాయుడు (గాంధీ), స్థానిక రెవెన్యూ, సచివాలయ సిబ్బంది సమక్షంలో గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రాన్ని సోమవారం తెరిచారు. ఈ సందర్భంగా సర్పంచ్ గాంధీ మాట్లాడుతూ గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు పౌష్టికాహారాన్ని గత కొన్ని రోజులుగా ఇవ్వకపోవడంతో వారందరికీ తిరిగి యధావిధిగా ప్రభుత్వం ఇస్తున్న పౌష్టికాహారాన్ని అందజేయాలనే ఉద్దేశ్యంతో స్థానిక రెవెన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో సోమవారం ఆయా అంగన్వాడీ సెంటర్లను తెరిపించి గ్రామ సచివాలయ వాలంటీర్లకు ఒక్కొక్క సెంటర్‌కు ముగ్గురు నుండి నలుగురిని ఇన్చార్జిలుగా నియమిస్తూ, నేటి నుండి యధావిధిగాగా చిన్నారులు అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే విధంగా వారికి పౌష్టికారాన్ని అందించాలనే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దృఢ సంకల్పం, కృత నిశ్చయంతో అంగన్వాడీ కేంద్రాలను తెరిపించారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సచివాలయ కన్వీనర్ రఘురామ రాజు, అమలకంటి నాగేశ్వరరావు, కొలగాని నరసింగరావు, కార్యదర్శి చిటికెల ఉమా దేవి, మహిళా పోలీస్ టి. రత్నకుమారి, వీఆర్వో జిలానీ, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## రాబోయేది బిసిల ప్రభుత్వం-కశిరెడ్డి ప్రసాద్



యలమంచిలి, (విశాఖ సమాచారమ్): యలమంచిలి నియోజక వర్గంలో జరిగిన పాద యాత్రలో బిసిలకు వరాల జల్లు కురిపించారని రాష్ట్ర బిసి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి కశిరెడ్డి ప్రసాద్ సోమవారం నాడు ఒక ప్రకటనలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజకలకు, నాయి బ్రాహ్మణలకు విశ్వబ్రాహ్మణులకు, చేనేత కార్మికులకు, కల్లు గీత కార్మికులకు, ఆదరణ పథకం ద్వారా వారికి కావలసిన అన్ని పనిముట్లను అందజేస్తామని హామీ ఇచ్చారన్నారు. యాదవ, గవర, వెలమ, ఇతర అన్ని బిసి కులాలు సమావేశాలు ఏర్పాటు చేసి ఆ కులాలుకు అన్ని సదుపయాలూ కల్పిస్తామని ఇచ్చిన హామీతో బిసిలకు గుండె ధైర్యం ఏర్పడిందన్నారు. అదే విధంగా రక్షణ చట్టం అమలు చేసి వారికి సామాజిక భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చి, రాబోయేది మీ అందరి బిసిల ప్రభుత్వమని నియోజక వర్గములో జరిగిన జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆయన యువ గళం పాదయాత్రలో హామీ ఇచ్చారన్నారు. ఈ పాదయాత్రలో పాల్గొని యాత్రను జయప్రదం చేసిన వారందరికీ ధన్యావాదాలు తెలియజేస్తు న్నానన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగ దేశం పార్టీను గెలిపించి నారా చంద్ర బాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేసి రాష్ట్ర సంక్షేమ అభివృద్ధికి తోడ్పడాలని బిసి సంక్షేమ సెల్ అధ్యక్షులు తెలిపారు.

| | |
|---|---|
| మంగళవారం 19-12-2023 | |
| శోభకృత్ నామ సంవత్సరము | |
| దక్షిణాయణం హేమంత ఋతువు | |
| మార్గశిర మాసం | |
| తిథి | : శు. తదియ రా. 01.02 |
| నక్షత్రం | : పూర్వాషాఢ ఉ. 10.38 |
| వర్జ్యం | : సా. 06.15 ల 07.46 |

## తిరస్కరించిన అర్జీలకు వివరణ ఇవ్వాలి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్పందన కార్యక్రమంలో వచ్చే అర్జీలలో తిరస్కరించిన వాటిలో అందుకు గల కారణాలను తెలియజేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి దరఖాస్తులు, ఫిర్యాదులు స్వీకరించారు. స్పందన అర్జీలను వేగంగా పరిష్కరించాలన్నారు. ఈరోజు స్పందనకు 360 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో ఎక్కువగా భూ సమస్యలు, రేషన్ కార్డుల దరఖాస్తులు వచ్చాయి. కలెక్టర్ తోపాటు జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి, డిఆర్ఓ బి.దయానిధి, ఈ ఎస్ డబ్ల్యూ ఎస్ ప్రత్యేక అధికారి మంజులవాణి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 2024లో ధరలను దాదాపు 2% పెంచనున్న స్కోడా ఆటో ఇండియా

ముంబై, (విశాఖ సమాచారమ్): స్కోడా ఆటో ఇండియా జనవరి 1, 2024 నుండి తన శ్రేణి కార్ల రేట్లపై దాదాపు 2% ధరల పెంపును ప్రకటించింది.

ఈ పెంపు మొత్తం స్కోడా ఆటో ఇండియా వాహనాలపై ప్రభావం చూపుతుంది. కుషాక్ ఎస్ యూవీ, స్లావియా సెడాన్, కోడియాక్ లగ్జరీ 4x4. సరఫరా, ఇన్‌పుట్, నిర్వహణ ఖర్చులు పెరగడం వల్ల ధరల సవరణ జరిగింది. స్కోడా ఆటో ఇండియా జులై 2021లో భారతదేశం కోసం ప్రత్యేకంగా అభివృద్ధి చేసిన ఆల్-న్యూ MQB-A0-IN ప్లాట్‌ఫామ్ ఆధారంగా కొత్త కుషాక్‌ను పరిచయం చేసింది. అదే ప్లాట్‌ఫామ్ ఆధారం గా ఏప్రిల్ 2022లో స్లావియా సెడాన్‌ను ప్రవేశపెట్టింది. రెండు కార్లు ఇప్పుడు GCC మరియు ఇతర రైట్ హ్యాండ్ డ్రైవ్ మార్కెట్‌లకు ఎగుమతి చేయబడ్డాయి మరియు 2024లో వియత్నాంలోకి కంపెనీ ప్రవేశానికి నాయకత్వం వహించబోతున్నాయి. కుషాక్, స్లావియా రెండూ గ్లోబల్ NCAP కొత్త, కఠినమైన క్రాష్ టెస్ట్ ప్రోటోకాల్‌ల కింద పెద్దలు, పిల్లల కోసం పూర్తి 5- స్టార్‌లను సంపాదించాయి. Euro NCAP కింద కోడియాక్ పెద్దలు, పిల్లలకు 5-స్టార్‌లను కలిగి ఉండటంతో, స్కోడా ఆటో ఇండియా 100% ఫ్లీట్ 5-స్టార్ రేటింగ్, క్రాష్-టెస్టెడ్ కార్లను కలిగి ఉంది.

## (మొదటి పేజీ తరువాయిలు)

### అవినీతి, అక్రమ వైసిపి పాలనను అంతమొందించాలి : పురందేశ్వరి

చేస్తోంది. జగనన్న ఉయ్యాల జంపాల మాదిరిగా రోడ్లు ఉన్నాయి యన్నారు. రాష్ట్రం ఎటు చూసినా అవినీతితో నిండిపోయింది. తోటపల్లి రిజర్వాయర్ బ్యారేజ్ పనులు లేవన్నారు.

నిర్వాసితులు ఆదుకోలేదు. జంజావతి 35 వేల ఎకరాల సాగు నీరు అందిస్తోంది అయితే ప్రాజెక్ట్ పూర్తి చేయలేదని, ఏం చేశారు అని ప్రశ్నించారు.

పార్వతీపురంలో 16గిరిజన గ్రామాల అభివృద్ధి లేదు. షెడ్యూల్డ్ తెగలకు రాష్ట్ర ప్రభుత్వం ఏం చేసింది. ప్రాంతీయ విద్వేషం రగిల్చి కులాల మధ్య విద్వేషం రెచ్చగొట్టే పనిలో వైసీపీ ప్రభుత్వం ఉందన్నారు. పాత్రికేయుల సమావేశంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి, జిల్లా బిజెపి అధ్యక్షుడు ద్వారపురెడ్డి నివాస్, మాజీ ఎంపీ కొత్తపల్లి గీత, మాజీ ఎమ్మెల్యే నిమ్మక జయరాజు, తదితరులు పాల్గొన్నారు.

### ఏపీలోని వైద్య రంగ సంస్కరణలు దేశానికే ఆదర్శం

మండలంలో ఒక వైద్య శిబిరం చొప్పున 14 వారాల్లో అన్ని సచివాలయాల్లో పూర్తి చేసేలా చర్యలు చేపట్టామని తెలిపారు.

జగనన్న ఆరోగ్య సురక్ష మొదటి విడతలో 2,10,000 మంది రిజిస్టర్ కాగా అందులో 850 మందిని వివిధ ఆసుపత్రులకు పంపగా, ఐదుగురికి శస్త్ర చికిత్సలు కూడా నిర్వహించినట్లు వివరించారు. సంక్రాంతి లోపు సరఫరా కానున్న కళ్ల జోళ్లను కూడా పంపిణీ చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు.

మొదటి విడతలో మాదిరిగా ప్రతి ఆరోగ్య శిబిరానికి ఇద్దరు వైద్యాధికారులతో పాటు ఇతర వైద్య సిబ్బందిని కేటాయిస్తామని కలెక్టర్ తెలిపారు.

వై.ఎస్.ఆర్. ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా వైద్యం పొందటం ఎలా? కరపత్రాలు 6 లక్షలు జిల్లాకు వచ్చాయని, అలాగే ఆడియో విజువల్స్ కూడా చేరాయని, వాటిని ఎ.ఎన్.ఎం., ఆశా, మహిళా పోలీసుల ద్వారా ప్రతి ఇంటికీ చేరేలా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. వీటితో పాటు ఆరోగ్య శ్రీ, దిశా యాప్‌లు డౌన్ లోడ్ చేసుకోవడం, వాటిని లబ్ధిదారులు వినియోగించుకునేలా అవగాహన కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. జిల్లాకు 25 వేల స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డులు వచ్చాయని, వాటిని నియోజకవర్గానికి అయిదేసి గ్రామాల్లో పంపిణీ చేసి అవగాహన కల్పించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

వీడియో సమావేశంలో నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి, వాసుపల్లి గణేష్, జీవీఎంసీ కమిషనర్ సి.ఎం.సాయి కాంత్ వర్మ, నెడ్ క్యాప్ మాజీ ఛైర్మన్ కె.కె. రాజు, ఆరోగ్యశ్రీ జిల్లా సమన్వయకర్త డా.కె.వి.వి.ఎస్.ఎన్. రాజేష్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.పి. జగదీశ్వర రావు, ఆరోగ్యశ్రీ జిల్లా మేనేజర్ టి. సత్య శ్రీనుబాబు, వైద్యాధికారులు, ఆరోగ్యశ్రీ టీమ్ లీడర్స్ తదితరులు పాల్గొన్నారు.

### విశాఖ శారదాపీఠంలో సుబ్రహ్మణ్య షష్టి వేడుకలు

ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర స్వామి పీఠంలో కొలువుదీరిన షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో పంచామృతాలతో విశేష అభిషేకం నిర్వహించారు. స్వరూపానందేంద్ర స్వామి తన అనుష్ఠాన దైవానికి హారతులిచ్చి పూజలు చేసారు. వల్లీ దేవసేన సమేతుడైన సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణం సంప్రదాయబద్ధంగా నిర్వహించారు..

### కర్ణాటకలో చాపకింద నీరులా కోవిడ్ - అడ్వైజరీ జారీ

వైద్యానికి బదులుగా డాక్టర్లను సంప్రదించాలని పేర్కొంది.

ఈ మేరకు కర్ణాటక ఆరోగ్యశాఖ మంత్రి దినేష్ గుండూరావు ఓ ప్రకటన జారీ చేశారు. వయోధిక వృద్ధులు, దీర్ఘకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నవారు తప్పనిసరిగా మాస్కులను ధరించాల్సి ఉంటుందని తెలిపారు.

60 సంవత్సరాలు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నవారు మాస్కులను ధరించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. గుండె, శ్వాసకోస సంబంధిత ఇబ్బందులు ఉన్నవారు, దీర్ఘకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పేషెంట్లు మాస్కులను ధరించాలని కోరారు. కోవిడ్‌ను ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉన్నామని, ప్రజలు ఆందోళన చెందనక్కర్లేదని దినేష్ గుండూరావు చెప్పారు.

వృద్ధులు, గర్భిణీలు, రోగనిరోధకశక్తి లేనివారు, దీర్ఘకాలంగా వైద్య చికిత్సలను తీసుకుంటున్న వారు ముందు జాగ్రత్త చర్యలను తీసుకోవాల్సి ఉంటుందని, దీనిపై త్వరలోనే మార్గదర్శకాలను జారీ చేస్తామని మంత్రి అన్నారు. ఎలాంటి అనారోగ్యం కలిగినా డాక్టర్లను సంప్రదించాలని, ఆసుపత్రుల్లో అడ్మిట్ కావాలని కోరారు.

జ్వరం, చలి, ఆకలి లేకపోవడం, మైయాల్జియా, వికారం, తుమ్ములు, పొడి దగ్గు తగ్గకపోవడం, అకస్మాత్తుగా అనారోగ్యానికి గురికావడం న్యుమోనియా సాధారణ లక్షణాలు అని, వీటితో బాధపడుతున్న వారు వెంటనే డాక్టర్లను లేదా సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం/ ఆసుపత్రులను సంప్రదించాలని సూచించారు.

### నగరంలో రోడ్లు, కూడళ్ళ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయండి

జంక్షన్ వరకు పలుచోట్ల రోడ్డు విస్తరణ, కాలువలు, ఫుట్పాతుల నిర్మాణం, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు, అవసరమైన చోట సెంటర్ మీడియన్ అభివృద్ధి పనులను చేపట్టుటకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎస్.ఇ.వేణుగోపాల్ కు కమిషన్ ఆదేశించారు. అల్లూరి సీతారామరాజు జంక్షన్ నుండి సత్యం జంక్షన్ వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ, కాలువ నిర్మాణం పనులను కమిషనర్ పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక ఇంజనీర్ మత్స్యరాజు, ఏ ఎం ఓ హెచ్. డాక్టర్ సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### గంజాయి రవాణాకు సరికొత్త పంథా

కొంతమంది గంజాయి కార్యకలాపాలు ప్రారంభిస్తున్నారు. నిస్సహాయ స్థితిలో ఉన్న ఇంటి యజమానులకు మాయ మాటలు చెప్పి కథ నడిపించేస్తున్నారు. 'ఇద్దరు ముగ్గురే ఉంటాం. కూలీ పనులు చేసుకుంటాం. గొడవ, అల్లర్లు అస్సలు చేయం. అద్దె సకాలంలో చెల్లించేస్తాం.' అంటూ నమ్మ బలుకుతున్నారు. బ్యాచిలర్స్‌కు అద్దె ఇల్లు ఇవ్వమని చెబితే ఫ్యామిలీ కూడా తీసుకొస్తామని నమ్మిస్తున్నారు. ఇలా అద్దె ఇంట్లో దిగి నమ్మకస్తులుగా ఉంటూ గంజాయి దందా ప్రారంభించేస్తున్నారు.

**స్టాక్ పాయింట్లు పెట్టుకొని :**

ఇలా విశాఖలో పెందుర్తి, గాజువాకలో గుట్టు చప్పుడు కాకుండా స్టాక్ పాయింట్లను పెట్టి వ్యవహారాలను నడుపుతున్న ముఠాలను గతంలో పట్టుకున్నారు పోలీసులు. తాజాగా రెండవ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో అచ్చమ్మపేట వద్ద నుంచి అక్రమంగా గంజాయి నిల్వ చేసి, ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు ఆ ప్రాంతంలో పోలీసులు విస్తృత గాలింపు చర్యలు చేపట్టారు. మనోరమ థియటర్ సమీపంలో సాయిబాబా గుడి వద్ద ఒక ఇంటిలో ఏడు బ్యాగుల్లో గంజాయి రవాణా చేయడానికి సిద్ధంగా ఉంచినట్లు గుర్తించారు. ఎన్.డి.పి.ఎస్ యాక్ట్ నందు కేసు నమోదు చేసి సుమారు 200 కేజీలు గంజాయిని సీజ్ చేశారు. సిపి రవిశంకర్ అయ్యనార్ స్వయంగా రంగంలోకి దిగి కేసు పై ప్రత్యేకంగా దృష్టి సారించారు.

**ఇంటి యజమానుల నిర్లక్ష్యమే వాళ్లకు కలిసొస్తోంది :**

పోలీసులు వెళ్లిన సమయంలో నిందితులు పరారీలో ఉన్నట్లు గుర్తించి ఇంటి యజమానుల వద్ద నిందితుల గురించి ఆరా తీశారు. తమ ఇంట్లోనే గంజాయి స్టాక్ పాయింట్ పెట్టారన్న విషయం తెలుసుకొని యజమానులే అవ్వక్కయ్యారు. కాలనీ వాసులంతా నోరేళ్లపెట్టారు. అసలు విషయం తెలుసుకొని అవాక్కయ్యారు. అయితే నిందితులకు సంబంధించి ఎటువంటి సమాచారం వారికి తెలియదని వారి ఫోటో ID కార్డ్స్ కూడా తీసుకోలేదని తెలిపారు ఇంటి యజమాని ధనలక్ష్మి.

**కూపీ లాగితే డొంకంతా కదిలింది :**

కుపి లాగితే ఒక్కొక్కరు బయటపడ్డారు. ఇంటిని అద్దెకి తీసుకున్న చెవ్వాకుల రామును ట్రాక్ చేసి అరెస్ట్ చేశారు పోలీసులు. అతన్ని విచారించిన పోలీసులకు తీగ లాగితే డొంక కదిలేంత పని అయింది. అల్లూరి జిల్లాకు చెందిన జర్రిపోతుల తాతాజీ రమణ గంజాయి సేకరించి పెట్టేవాడు. కొర్ర చిరంజీవి, పాండు కలిసి వాహనాల ద్వారా గంజాయిని విశాఖ వరకు తరలించేవారు. ఆ వాహనానికి పైలట్ గా ఆదిరాజు నాయుడు, దుర్గాప్రసాద్, శివకృష్ణ కూర్మారావు ఉంటూ ఎక్కడ ఎవరికి అనుమానం రాకుండా చూసుకునేవారు. వీరందరినీ అరెస్ట్ చేసిన పోలీసులు రాముని విచారించారు. తమిళనాడు రాష్ట్రం తిరుచికి చెందిన రాము గంజాయిని మహమ్మద్ అబ్బాస్‌కు అందజేసేవాడు.రాము ఇచ్చిన సమాచారంతో షేక్ మహ్మద్ అబ్బాస్, అతని సహాయకుడు సిరాజుద్దిన్‌ను అరెస్ట్ చేశామన్నారు డీసీపీ శ్రీనివాసరావు.

**తరలింపు ఇలా :**

విచారణ సమయంలో షేక్ మహ్మద్ అబ్బాస్ తాను ముంబై సబ్-అర్బన్, బోరివాలికి చెందిన అముద, కునాల్‌లకు గంజాయిని సరఫరా చేసినట్లు ఒప్పుకున్నాడు. ఇలా ఏజెన్సీ టు ముంబై వయా విశాఖ గంజాయిని సరఫరా చేస్తున్నారు. కిలోల కొద్ది తీసుకొచ్చి స్టాక్ పాయింట్లు పెట్టి మరీ కిలోల చొప్పున వేరు వేరుగా మూడో కంటికి తెలియకుండా పార్శిల్ చేసేస్తున్నారు. ఈ కేసులో పోలీసులు, మరి కొంతమంది కోసం గాలిస్తున్నారు. రెండు కార్లను సీజ్ చేశామన్నారు డీసీపీ శ్రీనివాసరావు.

**గంజాయి లభిస్తే ఆ ఇంటిని**

అయితే, ఈ కేసులో ఇంటి యజమాని నిర్లక్ష్యం కూడా కనిపించినట్టు పోలీసులు గుర్తించారు. ఎందుకంటే గుర్తు తెలియని వారికి అద్దెకు ఇవ్వడమే కాకుండా అద్దెకు దిగిన తర్వాత కూడా కనీసం వారి గుర్తింపు కూడా తీసుకోక పోవడం బాధ్యత రాహిత్యంగా పోలీసులు నిర్ధరించారు. ఎటువంటి వివరాలు తీసుకోకుండా ఇంటిని అద్దెకు ఇచ్చి గంజాయి అక్రమ రవాణాకు కారణమయినందుకుగానూ గంజాయి లభ్యమైన ఆ ఇంటిని సీజ్ చేసేందుకు రంగం సిద్ధం చేశారు. నగరంలో ఎవరికైనా ఇంటిని అద్దెకు ఇచ్చే సమయంలో వారి పూర్తి సమాచారంతో పాటుగా ఫోటో ఐడి కార్డ్ తప్పనిసరిగా తీసుకోవడంతో పాటూ పోలీస్ వెరిఫికేషన్ చేసుకొని అద్దెకు ఇవ్వడం సురక్షితం అన్నారు సిపి.

**అప్రమత్తంగా ఉండాలి**

గతంలోనూ ముందు కూడా ఇలా పెందుర్తి, గాజువాక ఏరియాలలో గంజాయి పంపిణీ కేంద్రముగా ఉన్న రెండు ఇళ్లను పట్టుకొని ఎన్.డి.పి.ఎస్ యాక్ట్ నందు సీజ్ చేశారు. అయితే ఈ కేసులో కొరియర్, పార్సెల్ సర్వీసెస్ మూటల్లో గంజాయి లభించడం పోలీసుల అనుమానాలకు మరింత పెంచింది. కొరియర్ సర్వీస్ ద్వారా గంజాయి తరలిపోతుందా అన్న కోణం లోనూ దృష్టి సారించారు పోలీసులు. కొరియర్ పార్సిల్ సంస్థలకు ప్రత్యేక సూచనలు జారీ చేశారు. గంజాయి పార్సెల్ లభిస్తే కొరియర్ సంస్థలను బాధ్యులుగా చేస్తామని హెచ్చరించారు. నగరంలో అద్దెకు ఇళ్లకు ఇచ్చే వాళ్లు అప్రమత్తంగా ఉండాలని సూచనలు జారీ చేశారు. సో బీ అలర్ట్ ఇంటిని అద్దెకు ఇచ్చే ముందు ఒకటికి పది సార్లు ఆలోచించుకొని అడుగు వేస్తే మంచిది. లేకుంటే గంజాయి కేసుల్లో చిక్కుకోక తప్పదని సున్నితంగా సూచిస్తున్నారు పోలీసులు.

# వి-శాఖ సమాచారమ్

మంగళవారం 19-12-2023


## పొగ చేత నిప్పు, దుమ్ము చేత అద్దం

పొగ చేత నిప్పు : సత్వం గుణం కలిగిన వానికి "పొగ నిప్పును చుట్టుకున్నట్లు "అజ్ఞానం పొగలాగా జ్ఞానం అనే నిప్పును" చుట్టుకుని ఉంటుంది . నిప్పు రాజుకునే కొద్ది (శ్రవణం మననం ధ్యానం అనే జ్ఞానం పెరిగే కొలది) పొగ తగ్గిపోతుంది.

అపుడు పూర్ణ జ్ఞానంతో నిప్పు కణికలా సాధకుడు ప్రకాశిస్తూలి లిఉంటాడు. అంటే ఈ సత్వ గుణం కలిగిన వారు కామాన్ని (కోరికలు) జయించటానికి పెద్దగా కష్టపడాల్సిన పని లేదు. కామాన్ని జయించావు అంటే మనసులి

లినీ అదుపులో ఉన్నట్లే ఆ మనసును చంపేసావు అంటే అంతా సమస్థితే . ఏది వచ్చినా మరేది వెళ్ళిపోయినా నీ భావనలో మార్పు రాదు.అంతా ప్రశాంతం..

దుమ్ము చేత అద్దం :

ఈ రజోగుణం కలిగిన వారు భౌతికమైన కర్మలు ఆచరిస్తూ , బాహ్య విషయాలపై ఎక్కువ శ్రద్ధ కలిగి ఉంటారు . ఈ మేను నేను అంటు .. నేను నా హొదా ... నా స్టేటస్ ... ఇలా ... ఎన్నో ఎన్నెన్నో ... ఎదో ఒకరోజు వారు సత్యాన్ని తెలుసుకుని ప్రయత్న పూర్వకంగా వ్యర్థాన్ని (మురికిని) తుడిచి వేస్తె తప్ప ఆ మురికి దాని అంతట అది వెళ్ళిపోదు. (అజ్ఞానం అనే మురికిని వదిలించు కోవాలి అంటే సత్యం తెలుసుకోవాలి అనే త్రుష్ణ తో ఎప్పటి నుండో పేరుకున్న మురికి అనే ఈ తొడుగును వదిలించు కోవడానికి భక్తీ , జ్ఞాన వైరాగ్యం అనే క్లినింగ్ ఫవడర్ తో కడగాలి సిందే . ఎందు కంటే కొత్త గోడకు సున్నం కొట్టినట్లే . దాన్ని కడగాలి , తోమాలి అంటే కష్టపడాలి సిందే.

మావి చేత శిశువు : ఇది తమో గుణం : దున్నపోతు పై వాన చినుకు పడ్డట్లే , ఇంచు మించు పశువులా ప్రవర్తిస్తూ ఉంటారు.

శారీరక సుఖాలు , నేను , నాది , నాకోసం ఏమైనా చేస్తారు . కొక్కెల కొలిమిలో కాలిపోతూ , తెగిన పతంగంలా, పరుగులు తీస్తారు. వీరిలో కోరికలకు అంతం ఉండదు. ఎన్ని కట్టెలు వేసినా అగ్ని చల్లార నట్లు.. మనసుకు శాంతి ఉండదు. ఇంతకు ఇంతకు మించి.. ఇంకా..ఇంకా అంటూ..అంటే గర్భంలో శిశు వును మావి పూర్తిగా కప్పేసినట్లు వీరికి అజ్ఞానం కప్పుకుని ఉంటారు . దాన్ని తొలగించడం సాధ్యం కాదా ? ఎందుకు కాదు తొమ్మిది నెలలు ఆగవలసిందే. అంటే వాని ప్రారబ్దం క్లియర్ అయ్యే వరకు ఎవరు చెప్పినా..ఉహూ..మైండ్ కు ఏది ఎక్కదు.ఆ పరిపక్వత అనేది ఆ జీవికి ఉండదు.

ఇక్కడ మనం అర్థం చేసుకోవలసినది ఏమిటి అంటే ?

అగ్నిని పొగ కమ్ముకున్నా .. అగ్నిలో మార్పు లేదు.

అద్దాన్ని దుమ్ము కమ్మేసినా..

అద్దం లో మార్పు లేదు..

శిశువును మాయ కమ్మినా..

శిశువులో మార్పు లేదు.

పొగ , దుమ్ము , మాయ ,, అన్ని వచ్చి పోయేవే..

కాని సత్యం శాస్వితం ఎప్పుడూ మార్పే లేదు..

ఆ సత్వమే!

"అహం బ్రహ్మస్మి"..

........

వాసనలు అంటే?

వాసనా సంస్కారాలు ఏమిటి?

కోరికకి బీజం సంస్కారం. సంస్కారం అంటే ఏమిటి? గత జన్మలో పదే పదే చేసిన ఒకే రకం కర్మ యొక్క ముద్రలు ఒకదాని మీద ఇంకోటి పడి అవి బలోపేతం అవుతాయి.

ఇలా బలోపేతం అయిన కర్మల ముద్రనే సంస్కారం అంటాం. సంస్కారం ఎంత బలంగా వుంటే దాన్ని చేసే పరిస్థితుల్లో చిక్కుకున్నప్పుడు ఆ సంస్కారం మనల్ని ఆ పనిని చేసేలా అంతగా ప్రేరేపిస్తుంది.

గతంలో చేసిన కర్మలు మనస్సులో లోతుగా నిక్షిప్తం అయివుండి, కోరికలకి బీజాలు అవుతాయి.

గ్రామఫోను రికార్డులో అనేక గీతలుంటాయి. మరి పాటలు ఏ గీత నించి వినిపిస్తాయి? నిజానికి గ్రామఫోను రికార్డులో ఉండే గీత ఒక్కటే. మొదటి నించి చివరిదాకా కొనసాగే గీత అది.

ఆ ఒక్క గీత నించి ఎలా పాట వస్తుందో అలా మనలోని వాసనల నించి కోరికలు, ఆలోచనలు పుట్టుకు వస్తాయి. వాటిని బట్టి కర్మలని ఆచరిస్తాం.

కాని మనకి ఉన్న విశిష్టత వాటిని ఆచరించాలా, వద్దా అని నిర్ణయించే విచక్షణా శక్తిని కలిగి ఉండటం, వాసన అంటే ఏమిటి? ఈ జన్మలో అధికంగా చేసింది వాసన అని, గత జన్మల నించి చేయగా వచ్చింది సంస్కారం అని వేదాంతులు అంటారు.

అంటే నీరు పల్లానికి ఎలా పారుతుందో అలా ఈ జన్మలో ఓ సారి చేసిన కర్మని, మళ్ళీ ఆ సందర్భం వస్తే దాన్నే మళ్ళీ చేయడాన్ని ఆధ్యాత్మిక పరిభాషలో 'వాసన' అంటారు.

ఈ జన్మలో చేసిన ఒకే రకం కర్మల సముదాయాన్ని వాసన అంటారు.

ఈ వాసనకి చక్కటి ఉదాహరణ, మనం ఇంకో నలుగురితో కలిసి షేర్ టేక్సీలో విజయవాడ నించి విశాఖపట్నం బయలుదేరాం.

మధ్యలో ఓ చోట టిఫిన్ కి, మరో చోట భోజనానికి ఆగాం. తిరిగి మనం టేక్సీ ఎక్కినప్పుడు అంతా మొదట కూర్చున్న సీట్లలోనే కూర్చుంటారు తప్ప ఇంకో సీట్లో కూర్చోరు. (అన్ని సీట్లు సౌకర్యంగా ఉన్నాయనుకుందాం) ముందు ఫలానా చోట కూర్చోవడం అనే కర్మని ఓ సారి చేసాక తిరిగి అదే కర్మని చేయడానికే మనసు లాగుతుంది. దీన్నే వాసన అంటారు. ఇంకో ఉదాహరణ చూడండి.

వ్రాసుకునే బల్లకి కుడివైపు పెన్ స్టాండ్ ఉంచి పది రోజులు దాన్ని ఉపయోగిస్తే, ఆ పెన్ స్టాండ్ ని ఎడమ వైపుకి జరిపినా, పదకొండో రోజు మన చెయ్యి యాంత్రికంగా కుడివైపుకే వెళ్తుంది. ఇదే వాసన. అలవాటే వాసన.

పూర్వ జన్మలో ఓ మనిషి ఏది అధికంగా చేస్తే ఆ మనిషి ఈ జన్మలో కూడా అదే పనిని చేయడమే సంస్కారం అంటే. మనిషి స్వబుద్ధితో చేసే చాలా కర్మలకి మూలం అతను పూర్వ జన్మల్లో ఆర్జించుకున్న ఈ వాసనా సంస్కారాల బలమే.

ఓ వ్యక్తి పేకాట ఆడినా, మదిర పుచ్చుకున్నా, మగువల వెంట పడ్డా లేక నిత్యం గుడికి వెళ్ళినా, అనాధ శరణాలయం స్థాపించినా అవి పూర్వ జన్మల సంస్కార బలమే. ఆ సంస్కార లక్షణం వల్ల ఈ జన్మలో మనిషి తేలిగ్గా అలవాట్లలోకి వెళ్ళిపోతాడు.

సంస్కారం చెడుకి సంబంధించింది కావచ్చు. లేదా మంచిది కావచ్చు. దాన బుద్ధి, దైవ భక్తి, బ్రహ్మచారిగానే సన్యాసాశ్రమ స్వీకారం లాంటి ఉత్తమ సంస్కారాలు కూడా మనిషిలో వుండచ్చు. కొందరు పిల్లలుగా వుండగానే భగవత్ భక్తి కలిగి వుండటానికి పూర్వ జన్మ సంస్కారమే కారణం.

భగవన్నామ సంకీర్తనలు మొదలైన వాటివల్ల వాసనా సంస్కారాలు క్షీణిస్తాయి. మనిషి ఆధ్యాత్మికంగా ఎదగడానికి భగవత్ చింతన ఒక్కటే మార్గం. దానివల్ల కుసంస్కారాలు ఆవిరైపోయి మంచి సంస్కారాలు అలవడతాయి.

## జగనన్నకు చెబుదాంకు 205 వినతులు



విజయనగరం: జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి వినతుల స్వీకరణ కార్యక్రమాన్ని సంయుక్త కలెక్టర్ మయూర్ అశోక్, ఆధ్వర్యంలో నిర్వహించారు. విజయనగరం ఆర్.డి.ఓ సూర్య కళ డిప్యూటీ కలెక్టర్లు డి. వెంకటేశ్వర రావు, బి.సుదర్శన దొర, రాజేశ్వరి, సుమబాల, సుధారాణి , తదితరులు వినతులు స్వీకరించి సంబంధిత అధికారులకు వాటి పరిష్కారం కోసం పంపించారు.

జగనన్నకు చెబుదాంకు మొత్తం 205 వినతులు అందగా వీటిలో అత్యధికంగా రెవిన్యూ శాఖకు సంబంధించి 134, డి.ఆర్.డి.ఏ.కు 23, గ్రామ, వార్డు సచివాలయాల విభాగానికి 18, జిల్లా పంచాయతీ శాఖకు 10 చొప్పున , గృహనిర్మాణ శాఖకు 08, మునిసిపల్ శాఖకు 04, వైద్య ఆరోగ్య శాఖకు 04, చొప్పున వినతులు అందాయి. ఆయా శాఖలకు అందిన వినతులను సకాలంలో అర్జీదారుల సంతృప్తి మేరకు పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.

**ధాన్యం కొనుగోళ్ళ పై దృష్టి పెట్టాలి :**

స్పందన అనంతరం సంయుక్త కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోళ్ళు మొదలయ్యాయని, ప్రత్యేకాధికారులు రైతు భరోసా కేంద్రాలను సందర్శించి అన్ని చోట్ల ప్రారంభించింది లేనిదీ తనిఖీలు చేయాలన్నారు. గన్నీ సంచులు ఉన్నదీ లేనిదీ, కొనుగోళ్ళలో ఏవైనా సాంకేతిక పరమైన సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి గానీ లేదా డి.ఎస్.ఓ దృష్టికి గానీ తేవాలని సూచించారు. వర్షాల వలన కొంత ఆలస్యంగా మొదలయ్యిందని, కొనుగోళ్ళు వేగంగా, సక్రమంగా జరిగేలా చూడాలని తెలిపారు.

## కొత్త హెయిర్ ఆయిల్ 'సంపూర్ణ' ను విడుదల చేసిన పారాచూట్ అడ్వాన్స్‌డ్




విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మారికో లిమిటెడ్ ప్రీమియం హెయిర్ న్యూరిష్‌మెంట్ బ్రాండ్ అయిన పారా చూట్ అడ్వాన్స్‌డ్, కేశ సంరక్షణలో సరికొత్త ఆవిష్కరణ - పారాచూట్ అడ్వాన్స్ డ్ సంపూర్ణ హెయిర్ ఆ యిల్‌ను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు తీసుకువస్తోంది. పారాచూట్ అడ్వాన్స్ డ్ సంపూర్ణ కోకోనట్ హె యిర్ ఆయిల్ వినియోగదారుల కు ఒత్తైన, పొడవాటి, నల్లని జుట్టును అందించడంలో తిరుగులేని పరిష్కా రాన్ని అందించడం ద్వారా శిరోజ సంరక్షణలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి సిద్ధంగా ఉంది. ఈ తరహాలో మొట్టమొదటి రకం ఉత్పత్తి కొబ్బరి విశ్వసనీయమైన మంచితనాన్ని ఐదు ప్రత్యేక మూలికలు - ఉసిరి, మందార, అలోవెరా, మెంతి %డ% కరివేపాకు వంటి సుసంపన్నమైన లక్షణాలతో మిళితం చేస్తుంది, ఇది మీ శిరోజాలకు "అదనపు సంరక్షణ"ని అందిస్తుంది.

ఈ సందర్భంగా మారికో లిమిటెడ్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ సోమశ్రీ బోస్ అవస్థి ఈ కొత్త ఆవిష్కరణ గురించి తన ఉత్సా హాన్ని పంచుకున్నారు, "మారికోలో, ప్రజల జీవితాల్లో నిజంగా మార్పు తెచ్చే ఉత్పత్తులను రూపొందించ దంలో మేం చాలా గర్వపడుతున్నాం. పారాచూట్ అడ్వాన్స్ డ్ సంపూర్ణ పరిచయం మా హెయిర్ కేర్ పోర్ట్ ఫోలియోలో ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది. నేటి వేగవంతమైన జీవనశైలిలో, జుట్టు అందంగా మరియు ఆరోగ్యంగా ఉండటానికి 'ఎక్స్ ట్రా కేర్' అవసరం. అలాంటి 'ఎక్స్ ట్రా కేర్'ను కొబ్బరి పోషక శక్తిని ఐదు అసాధారణమైన మూలికలు -ఆమ్లా, మందార, కలబంద, మేతి, కరివేపాకుతో కలపడం ద్వారా 'పారాచూట్ అడ్వాన్స్ డ్ సంపూర్ణ' అందిస్తుంది".

పారాచూట్ అడ్వాన్స్ డ్ సంపూర్ణ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రముఖ రిటైల్ అవుట్‌లెట్‌లలో అందుబాటులో ఉంది.

## అమెజాన్లో హోం షాపింగ్ స్ప్రీ ప్రత్యేక అమ్మకాలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అమెజాన్ డాట్ ఇన్ లో రానున్న పండుగలు, శీతాకాలపు సీజను పురస్కరించుకొని హోం షాపింగ్ స్ప్రీ పేరుతో ప్రత్యేక అమ్మకాలను అందుబాటులోకి తీసుకొచ్చినట్టు ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. 16వ తేదీ నుంచి అమెజాన్ డాట్ ఇన్ లో సేల్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. హావెల్స్, లివ్గార్డ్, లూమినాస్ ఇంకా ఎన్నో వంటి ప్రసిద్ధిచెందిన బ్రాండ్స్ వీటిలో ఉన్నాయన్నారు. హోమ్, కిచెన్ అవుట్ డోర్ ఉత్పత్తులుపై 70 శాతం వరకు రాయితీలు ఉన్నాయన్నారు. సిటీబ్యాంక్, కోటక్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా ఇంకా ఎన్నో వాటినుండి 10 శాతం తక్షణ డిస్కౌంట్ పొందవచ్చు అన్నారు. క్రిస్మస్ ఉత్పత్తులపై 60 శాతం రాయితీ, గృహపకరణాలు ఇంటి అవసరాలు అనేక ఉపకారణాలపై ప్రత్యేక రాయితీలు అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు.

## ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రతీ సమస్యకూ పరిష్కారం చూపబడుతుంది

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం పురపాలక సంఘం, కొత్తవలస ప్రాంతం పరిధిలో గల 8వ వార్డు నాయుడు వీధిలో నేడు పర్యటంచిన స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు స్థానిక ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరిగింది. స్థానిక ప్రజలు కోరిక మేరకు కొత్త బోరు వేయించడం జరుగుతుంది అని అలానే అధికారులు పరిశీలనల అనంతరం అర్హులకు ఇంటి పట్టాలను మంజూరు చేయడం జరుగుతుంది అని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే సొంత నిధులతో సమకూర్చిన వస్త్రాలు, చీరలను క్రిస్టమస్ కానుకగా వీధిలో గల మహిళలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గోగు గాయత్రి, శంకరరావు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## బహుళ అభివృద్ధి పథకాలకు శంకుస్థాపన చేసిన ప్రధాని మోది

### అత్యధిక సంఖ్యలో దీపాలను వెలిగించి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సృష్టించిన వారణాశి ప్రజలు

విజయవాడ, (పీఐబీ): ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఉత్తర ప్రదేశ్‌లోని వారణాశిలో 19,150 కోట్ల రూపాయల విలువైన బహుళ అభివృద్ధి పథకాలకు శంకుస్థాపన చేసి జాతికి అంకితం చేశారు.

ఇతర రైల్వే ప్రాజెక్టులతో పాటు దాదాపు రూ.10,900 కోట్లతో నిర్మించిన నూతన పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ్ నగర్-న్యూ భౌపూర్ డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవం కూడా ఈ ప్రాజెక్టులలో ఉంది. కొత్తగా ప్రారంభించిన డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్‌లో వారణాసి-న్యూఢిల్లీ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు, దోహ్రీఘాట్-మౌ మెము రైలు మరియు ఒక జత సుదూర గూడ్స్ రైళ్లను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. బనారస్ లోకోమోటివ్ వర్క్స్ తయారు చేసిన 10,000వ ఇంజన్‌ను కూడా ఆయన జెండా ఊపి ప్రారంభించారు. 370 కోట్లకు పైగా వ్యయంతో రెండు ఆర్.ఓ.బీలతో పాటు గ్రీన్ ఫీల్డ్ శివ్‌పూర్-ఫుల్వారియా-లహర్తర రహదారిని ఆయన ప్రారంభించారు. ప్రధానమంత్రి ప్రారంభించిన ఇతర కీలక ప్రాజెక్టులలో 20 రోడ్లను బలోపేతం చేయడం మరియు విస్తరించడంబీ కైతి గ్రామంలో సంగం ఘాట్ రోడ్డు మరియు పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ ఆసుపత్రిలో నివాస భవనాల నిర్మాణం, పోలీస్ లైన్‌లో రెండు 200 మరియు 150 పడకల బహుళ అంతస్తుల బ్యారక్ భవనాలు మరియు పి.ఏ.సి. భుల్లన్‌పూర్‌లో 9 ప్రదేశాలలో నిర్మించిన స్మార్ట్ బస్ షెల్టర్‌లు మరియు అలైపూర్‌లో నిర్మించిన 132 కె. బ్లు సబ్‌స్టేషన్. . స్మార్ట్ సిటీ మిషన్ కింద యూనిఫైడ్ టూరిస్ట్ పాస్ సిస్టమ్‌ను కూడా ఆయన ప్రారంభించారు.

చిత్రకూట్ జిల్లాలో దాదాపు రూ. 4000 కోట్లతో 800 మెగావాట్ల సోలార్ పార్క్, మిర్జాపూర్‌లో రూ. 1050 కంటే ఎక్కువ వ్యయంతో నిర్మించనున్న కొత్త పెట్రోలియం ఆయిల్ టెర్మినల్ సహా రూ.6500 కోట్లకు పైగా విలువైన వివిధ ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేశారు. రూ. 900 కోట్లకు పైగా వ్యయంతో వారణాసి-భదోహి జాతీయ రహదారి 731 బి (ప్యాకేజీ-2) విస్తరణ బీ జల్ జీవన్ మిషన్ కింద రూ. 280 కోట్లతో 69 గ్రామీణ తాగునీటి పథకాలు మరియు అనేక ఇతర ఆరోగ్య రంగ ప్రాజెక్టులు.

సభను ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ దేవ్ దీపావళి సందర్భంగా అత్యధిక సంఖ్యలో దీపాలను వెలిగించి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సృష్టించినందుకు వారణాసి ప్రజలను ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగించారు. ఈ దృశ్యాన్ని ప్రత్యక్షంగా అనుభవించడానికి తాను హాజరు కానప్పటికీ, విదేశీ ప్రముఖులు మరియు పర్యాటకులతో సహా వారణాసిని సందర్శించే వారు తనను అప్‌డేట్ చేస్తూనే ఉన్నారని మరియు వారణాసి మరియు దాని పౌరుల ప్రశంసలను విన్నప్పుడు తాను గర్వించానని ఆనందాన్ని వ్యక్తపరిచారు. "కాశీ పౌరుడి పనిని ప్రశంసలతో ముంచెత్తినప్పుడు నేను అపారమైన గర్వాన్ని పొందుతాను", భగవాన్ మహాదేవుని భూమి సేవకు అంకితభావం ఎప్పటికీ సరిపోదని ప్రధాని అన్నారు.

"కాశీ అభివృద్ధి చెందినప్పుడు యుపి అభివృద్ధి చెందుతుంది, మరియు యుపి అభివృద్ధి చెందినప్పుడు దేశం అభివృద్ధి చెందుతుంది", దాదాపు రూ. 20,000 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టుల ప్రారంభోత్సవం మరియు శంకుస్థాపనపై అదే నమ్మకాన్ని ప్రస్తావిస్తూ ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు. వారణాసి గ్రామాలకు నీటి సరఫరా, బిహెచ్‌యు ట్రామా సెంటర్‌లోని క్రిటికల్ కేర్ యూనిట్, రోడ్లు, రైల్వేలు, విమానాశ్రయాలు, విద్యుత్తు, సౌరశక్తి, గంగా ఘాట్‌లు మరియు అనేక ఇతర రంగాలను ఆయన ప్రస్తావించారు మరియు ఇది ఈ ప్రాంతంలో అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తుంది. నిన్న సాయంత్రం కాశీ-కన్యాకుమారి తమిళ సంగమం రైలు, వారణాసి-న్యూఢిల్లీ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ మరియు దోహ్రీఘాట్-మౌ మెము రైళ్లను ఈరోజు జెండా ఊపి ప్రారంభం చేయడం గురించి కూడా ఆయన ప్రస్తావించారు. నేటి అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరినీ ప్రధాని అభినందించారు.

"వికసిత్ భారత్ సంకల్ప యాత్ర మొత్తం దేశంతో పాటు కాశీ కూడా కట్టుబడి ఉంది", కోట్లాది మంది పౌరులు, దానితో అనుసంధానం అవుతున్న వేలాది గ్రామాలు మరియు నగరాలకు వికసిత్ భారత్ సంకల్ప యాత్ర చేరుకుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. మోదీ వారణాసిలో వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రలో పాల్గొనడాన్ని ప్రస్తావిస్తూ, వీ.బీ.ఎస్.వై వ్యాన్‌లను ప్రజలు 'మోదీకి గ్యారెంటీకి గాడి' అని పిలుస్తున్నారని అన్నారు. "ప్రభుత్వ పథకాలకు అర్హులైన పౌరులందరినీ ఇందులో చేర్చడం ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది", పౌరులకు చేరువయ్యేది ప్రభుత్వమే తప్ప మరో మార్గం కాదని నొక్కి చెప్పారు. "మోదీ కి గ్యారెంటీ కి గాడి సూపర్ హిట్" అని, అంతకుముందు నిరాదరణకు గురైన వేలాది మంది లబ్దిదారులు వారణాసిలో వీ.బీ.ఎస్.వై తో కనెక్ట్ అయ్యారని ప్రధాన మంత్రి చెప్పారు. వీబీఎస్‌వై సమయంలో పొందిన ఆయుష్మాన్ కార్డులు, ఉచిత రేషన్ కార్డులు, పక్కా ఇళ్లు, ట్యాప్డ్ వాటర్ కనెక్షన్‌లు, ఉజ్వల గ్యాస్ కనెక్షన్‌లు వంటి ప్రయోజనాలను ఉదాహరణగా చెప్పారు. "వీ.బీ.ఎస్.వై అన్నింటికంటే ఎక్కువగా ప్రజల్లో విశ్వాసాన్ని నింపింది", ఈ నమ్మకం 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలనే సంకల్పాన్ని బలపరిచిందని ప్రధాన మంత్రి అన్నారు. అంగన్‌వాడీ పిల్లల ఆత్మవిశ్వాసం పట్ల ప్రధాన మంత్రి అపారమైన సంతృప్తిని వ్యక్తం చేశారు. మరియు అతని వీ.బీ.ఎస్.వై సందర్శన సమయంలో లబ్ధిదారుడు మరియు లఖపతి దీదీ అయిన శ్రీమతి చందా దేవితో అతని పరస్పర చర్యను కూడా ఆయన ప్రశంసించారు. వీ.బీ.ఎస్.వై గురించిన తన అభ్యాసానుభవంపై వెలుగునిస్తూ, "వీ.బీ.ఎస్.వై అనేది పబ్లిక్ డొమైన్‌లో పని చేసే వారి కోసం ఒక ప్రయాణ విశ్వవిద్యాలయం" అని ప్రధాన మంత్రి అన్నారు.

నగర సుందరీకరణ వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రధాని దృష్టి సారించారు. విశ్వాసానికి, పర్యాటకానికి కేంద్రంగా కాశీ వైభవం దినదినాభివృద్ధి చెందుతుందన్నారు. పునరుద్ధరణ అనంతరం 13 కోట్ల మందికి పైగా భక్తులు కాశీ విశ్వనాథ ధామ్‌లో దర్శనం చేసుకున్నందున పర్యాటక రంగం కొత్త ఉద్యోగాలను సృష్టిస్తోందని ఆయన తెలిపారు. విదేశాలకు వెళ్లేందుకు ముందుగా 15 దేశీయ గమ్యస్థానాలను సందర్శించాలని ఎర్రకోట ప్రాకారాల నుంచి తాను చేసిన ఉపదేశాన్ని ప్రజలకు గుర్తు చేశారు. స్వదేశీ టూరిజానికి ప్రజలు పెద్దపీట వేస్తున్నారని సంతృప్తి వ్యక్తం చేశారు. స్మార్ట్ సిటీ మిషన్ కింద యూనిఫైడ్ టూరిస్ట్ పాస్ సిస్టమ్‌తో సహా పర్యాటక సౌకర్యాలను మెరుగుపరచడం మరియు నగరం గురించి సమాచారాన్ని అందించడానికి పర్యాటక వెబ్‌సైట్ 'కాశీ'ని ప్రారంభించడం వంటి చర్యలను ప్రధాన మంత్రి జాబితా చేశారు. గంగా ఘాట్‌ల పునరుద్ధరణ పనులు ప్రారంభించడం, ఆధునిక బస్ షెల్టర్లు, విమానాశ్రయం, రైల్వే స్టేషన్లలో సౌకర్యాల గురించి కూడా ఆయన ప్రస్తావించారు.

ప్రధాన మంత్రి, ప్రసంగాన్ని ముగిస్తూ వారణాసిలో అభివృద్ధి ప్రవాహం మొత్తం ప్రాంతాన్ని నూతన శిఖరాలకు తీసుకెళ్తుందని , దశాబ్దాలుగా పూర్వాంచల్ ప్రాంతం నిర్లక్ష్యానికి గురైనా మహదేవ్ ఆశీర్వాదంతో మోదీ ఇప్పుడు సేవాకార్యక్రమంలో నిమగ్నమై ఉన్నారని మరియు మరికొద్ది నెలల్లో సార్వత్రిక ఎన్నికలు రానున్నాయని పేర్కొన్నారు. ప్రధాని మోదీ మూడోసారి భారత్‌ను ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. "ఈ రోజు నేను దేశానికి ఈ హామీ ఇస్తున్నానంటే, అది కాశీలోని నా కుటుంబ సభ్యులైన మీ అందరి వల్లే. నా తీర్మానాలను బలోపేతం చేస్తూ మీరు ఎల్లప్పుడూ నాకు అండగా ఉంటారు" అని ప్రధాన మంత్రి ముగించారు.

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఉత్తరప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య మరియు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ మంత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సముద్ర సంబంధిత టెక్నాలజీ నిపుణుల మారిట్రానిక్స్ : విశాఖపట్నంలో భారీ విస్తరణకు ప్రణాళికలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సెంటెనా గ్రూప్ కంపెనీకి చెందిన ప్రముఖ మెరైన్ ఎక్విప్‌మెంట్, మెరైన్ స్పేర్ పార్ట్స్ సప్లయర్, సిస్టమ్ ఇంటిగ్రేటర్ మారిట్రానిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (యంఐపియల్), విశాఖపట్నంలో నగరంలో తన భారీ విస్తరణకు ప్రణాళికలు చేపట్టడం ద్వారా భారీ టర్నోవర్ సాధించే దిశగా అడుగులు వేస్తూ నగరంలో తన సముద్ర సంబంధిత టెక్నాలజీ ఆర్డర్లను అనేక రెట్లు పెంచుకోవాలని చూస్తోంది. కంపెనీ ప్రస్తుతం తన ఉత్పత్తులను హిందుస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్‌కు సరఫరా చేస్తోంది మరియు భారత రక్షణ దళాల నుండి కూడా ఆర్డర్‌లను చురుకుగా కొనసాగిస్తోంది.

ఈ సంస్థ ఇటీవల భారతదేశంలోని ప్రధాన నౌకానిర్మాణం మరియు జనరల్ ఇంజనీరింగ్ కంపెనీ అయిన గోవా షిప్‌యార్డ్ లిమిటెడ్ (జియస్‌యెల్)తో కలిసి మారిటైమ్ నావిగేషన్, కమ్యూనికేషన్ సముద్ర టెక్నాలజీ రంగంలో దేశీయ పరిశోధన మరియు అభివృద్ధి ప్రయత్నాలను పెంచడానికి, విస్తృత శ్రేణిని అందిస్తోంది. వాణిజ్య మరియు రక్షణ ప్రయోజనాల కోసం సముద్ర ఉత్పత్తులు, ఆవిష్కరణలను సులభతరం చేస్తూనే, ఈ సహకారం భారత ప్రభుత్వం యొక్క 'ఆత్మనిర్భర్ భారత్' చొరవను లక్ష్యంగా చేసుకుంది.

ఎడ్జ్ రాడార్ అజ్నా, ఎడ్జ్ ఫాగ్ ఉదక్, ఎడ్జ్ కోనింగ్ సిస్టమ్‌లు మొదలైన వాటితో సహా మారిట్రానిక్స్ ఇండియా దేశీయంగా రూపొందించిన మరియు అభివృద్ధి చేసిన సముద్ర సంబంధిత టెక్నాలజీ ఉత్పత్తులను శ్రేణిని కలిగి ఉంది.

"విశాఖపట్నం భారతదేశంలోని ప్రధాన నౌకాదళ స్థావరం మరియు నౌకానిర్మాణ కేంద్రంగా ఉన్నందున ఇది మాకు చాలా ముఖ్యమైన మార్కెట్. లోతైన నీటి నౌకాశ్రయం కావడం వల్ల ఇది మాకు గొప్ప సామర్థ్యాన్ని అందిస్తుంది మరియు రాబోయే సంవత్సరంలో నగరం నుండి మా టర్నోవర్‌ని రెట్టింపు చేయాలని మేము చూస్తున్నాము. ప్రస్తుతం రక్షణ దళాలతో ఆర్డర్ల కోసం చర్చలు జరుపుతున్నాం. దాదాపు అన్ని మెరైన్ నావిగేషన్ అనలాగ్ రాడార్ స్కానర్‌లను సజావుగా ఏకీకృతం చేయగల మా సామర్థ్యంపై మేము చాలా గర్వపడుతున్నాము" అని మారిట్రానిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ వెంకటేశన్ ఎన్ అన్నారు.


## వైఎస్సార్‌సీపీలోకి జనసేన నేత యడ్లపల్లి



ఆంధ్రప్రదేశ్‌లో జనసేన పార్టీకి మరో బిగ్ షాక్ తగిలింది. జనసేనకు చెందిన కీలక నేతలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు.

సీఎం జగన్ సమక్షంలో కృష్ణా జిల్లా పెడన జనసేన నేత యడ్లపల్లి రామ్ సుధీర్ వైఎస్సార్‌సీపీలో చేరారు. రామ్ సుధీర్‌తో పాటుగా జనసేన స్థానిక నాయకులు యడ్లపల్లి లోకేష్, పొలగాని లక్ష్మీనారాయణ, మద్దాల పవన్, తోట జగదీష్, ప్రసాద్‌లు కూడా వైఎస్సార్‌సీపీలో చేరిపోయారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి సీఎం జగన్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మంత్రి జోగి రమేష్‌తో పాటు పలువురు వైఎస్సార్‌సీపీ నేతలు పాల్గొన్నారు.

# ఈ ఆహారాలతో కళ్లు ఆరోగ్యంగా, నక్షత్రాల్లా మెరిసిపోతాయి



మనిషి శరీరంలో ఉన్న జ్ఞానేంద్రియాల్లో కళ్లు చాలా ముఖ్యమైనవి. అవి లేకపోతే మనం ఎవీ చూడలేము. ప్రపంచం అంతా నల్లగానే కనిపిస్తుంది. ఆ అద్భుతమైన రంగుల లోకాన్ని చూడాలంటే ఖచ్చితంగా నేత్రాలు కావాల్సిందే. కళ్లు లేని వాళ్లు పడే బాధ చూస్తుంటేనే అది అర్థం అవుతుంది.

ఏ పనీ చేసుకోలేక వారు పడే ఇబ్బందులు అంతా ఇంతా కాదు. మరొకరి సాయం లేకుండా వారి పనులు కూడా వారు చేసుకోలేరు. అలాంటి సమస్యలు మీరు కూడా పడొద్దు అనుకుంటే కళ్లను కాపాడుకోవాల్సిందే. కళ్ల ఆరోగ్యం ఎంత బాగుంటే మీ జీవితం అంత బాగుంటుంది.

అయితే అవి కళ్లు ఆరోగ్యంగా ఉండాలన్నా, నక్షత్రాల్లా మెరిసిపోవాలన్నా కొన్ని ఆహారాలు తప్పనిసరి. కళ్ల ఆరోగ్యం బాగుంటనే మనిషి కూడా చాలా అందంగా కనిపిస్తాడు. కళ్లపైనే చాలా మంది అందం కూడా ఆధారపడి ఉంటుంది. మరి చేప కళ్ల లాంటి అందమైన కళ్లు కావాలన్నా, అవి బాగా కనిపించాలన్నా తీసుకోవాల్సిన ఆహార పదార్థాలు ఏవో మనం ఇప్పుడు తెలుసుకుందాం.

1. **ఆకుకూరలు:** ఆకుకూరలు దృష్టిని మెరుగు పరచడానికి చాలా బాగు ఉపయోగపడతాయి. అందులో ఉండే విటామిన్లు, యాంటీ ఆక్సిడెంట్ల వల్ల కళ్లు చక్కగా కనిపిస్తాయి. ముఖ్యంగా వీటిలో ఉండే లుటిన్ కూడా నేత్రాల ఆరోగ్యానికి మంచిది.

2. **క్యారెట్:** క్యారెట్‌లో విటమిన్ 'ఏ', బీటా కెరోటిన్ రూపంలో ఉంటుంది. విటామిన్ 'ఏ' కంటి చూపునకు తోడ్పడుతుంది. దీని వల్ల రెటీనాలో ఉండే వర్ణ ద్రవ్యాల్ని ఏర్పరచడానికి సహాయ పడుతుంది. ఇది కంటి చూపును మెరుగు పరుస్తుంది. కంటి ఇన్ఫెక్షన్లు కూడా రాకుండా రక్షిస్తుంది.

3. **చిలకడదుంప:** చిలకడదుంపలో ఉండే విటమిన్ ఏ, విటమిన్ సీ, లుటిన్ లు అధికంగా ఉంటాయి. దీనిలో గ్లైసెమిక్ ఇండెక్స్ కూడా చాలా తక్కువగా ఉంటుంది. ఇది కంటి చూపును మెరుగు పరుస్తుంది.

4. **బాదాం:** బాదాం పప్పులో విటమిన్ ఇ ఉంటుంది. బాదాం తరచుగా తీసుకుంటే వయసు మీద పడడం వల్ల వచ్చే మచ్చల క్షీణత, కంటి శుక్లం సమస్యను నివారిస్తుంది.

5. **గుడ్లు:** గుడ్లలో లుటిన్, జియాక్సంతిన్ సమృద్ధిగా ఉంటాయి. ఇది వయసు సంబంధిత దృష్టి లోపం ప్రభావాన్ని తగ్గిస్తుంది. వీటిలో విటమిన్ సి, ఇ, జింక్ కూడా పుష్కలంగా ఉంటాయి.

6. **సిట్రస్ పండ్లు:** సిట్రస్ పండ్లలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. విటమిన్ ఇ లాగా విటమిన్ సి అనేది యాంటీ ఆక్సిడెంట్. ఇది వయసు సంబంధిత దృష్టి సమస్యలతో పోరాడుతుంది.

7. **చేపలు:** చేపల వల్ల కూడా కంటి ఆరోగ్యం చాలా బాగుంటుంది. వీటిలో ఉంటే ఒమేగా-3 కొవ్వు ఫ్యాటీ అమ్లాలు, యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇది కంటి ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కళ్లు మసకగా కనిపించే సమస్య ఉన్న వారికి ఆ సమస్యను దూరం చేస్తుంది.

ఇంకెందుకు ఆలస్యం? పైన చెప్పిన ఆహార పదార్థాలన్నింటినీ వారంలో ఒక్కసారైనా తినండి. అంటే ఒక్కో రోజు ఒక్కో రకమైన ఆహారం తీసుకుంటే కేవలం కళ్ల ఆరోగ్యమే కాదండోయ్, మీ శరీర ఆరోగ్యం కూడా చాలా బాగుంటుంది.

# హిమోగ్లోబిన్ లేకపోతే ఎన్ని రకాల సమస్యలో ?



మీరు ఎప్పుడైనా ఏదైనా అనారోగ్య సమస్య వచ్చినప్పుడు డాక్టర్ వద్దకు వెళ్తే డాక్టర్ పలు వైద్య పరీక్షలు నిర్వహించడం, అందులో ఎక్కువ ఛాన్సెస్ మీకు హిమోగ్లోబిన్ లోపం ఉందని చెప్పడం చూసే ఉంటారు. దానికి కారణం హిమోగ్లోబిన్ లేకపోవడం వల్ల శరీరంలో చోటుచేసుకునే మార్పులే ఆరోగ్య సమస్యల రూపంలో బయటపడుతుంటాయి.

ఇంతకీ హిమోగ్లోబిన్ లోపం ఎందువల్ల ఏర్పడుతుంది అంటే ఐరన్ లోపం వల్ల హిమోగ్లోబిన్ లోపిస్తుంది. ఐరన్ ఉన్న ఫుడ్స్ తినకపోతే ముందుగా శరీరంలో ఐరన్ లోపిస్తుంది. ఆ తరువాత అది కాస్తా హిమోగ్లోబిన్ లోపానికి దారితీస్తుంది. అందుకే ఐరన్ ఫుడ్స్ ఎక్కువగా తినాలి. అలాగే విటమిన్ B12, ప్రొటీన్స్ వంటి పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకోవడానికే అధిక ప్రాధాన్యత ఇవ్వాలి.

**త్వరగా అలిసిపోతుంటారు**

శరీరంలో ఎర్ర రక్త కణాలు కానీ లేదా హిమోగ్లోబిన్ కానీ తక్కువగా ఉన్నప్పుడు శరీరంలోని అన్ని అవయవాలకు ఆక్సీజన్ అందడం ఇబ్బందిగా మారుతుంది. ఈ కారణంగానే హిమోగ్లోబిన్ లోపంతో బాధపడే వారు త్వరగా అలిసి పోతుంటారు. అంతేకాకుండా హిమోగ్లోబిన్ లోపంతో బాధపడే వారిలో తలనొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, కళ్లు తిరగడం, చర్మం పేలిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తుంటాయి.

**స్త్రీ, పురుషుల్లో హిమోగ్లోబిన్ నార్మల్ లెవెల్స్ ఎంత ఉంటాయి ?**

పురుషుల్లో నార్మల్ హిమోగ్లోబిన్ లెవెల్స్ 14.0 గ్రామ్స్ పర్ డెసిలిటర్ నుండి 17.5 gm/dl ఉంటాయి. స్త్రీల విషయానికొస్తే నార్మల్ హిమోగ్లోబిన్ లెవెల్స్ 12.3 gm/dl నుండి 15.3 gm/dl ఉంటాయి.

మెడిసిన్స్‌పై ఆధారపడకుండా హిమోగ్లోబిన్‌ని సహజంగా పెంచుకోవాలంటే పాలకూర లాంటి ఆకు కూరలు బాగా తినాలి. పాలకూరలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది.

పచ్చి బఠానీలు, పుప్పు ధాన్యాలు, బీన్స్ వంటి గింజల్లోనూ ఐరన్ అధికంగా ఉంటుంది. మీ ఆహారంలో వీటిని ఒక భాగంగా చేసుకుంటే ఆరోగ్యానికి మంచిది. డ్రై ఫ్రూట్స్‌తో పాటు ఎండు ద్రాక్షల్లోనూ ఐరన్ పుష్కలంగా ఉంటుంది.

**ఎలాంటి పండ్లు తింటే హిమోగ్లోబిన్ లెవెల్స్ పెరుగుతాయంటే**

యాపిల్స్, ద్రాక్ష పండ్లు, అరటి పండ్లు, దానిమ్మ పండ్లు, పుచ్చకాయలు వంటి పండ్లు తింటే హిమోగ్లోబిన్ లెవెల్స్ సహజంగా పెరుగుతాయి.

ఐరన్‌కి, హిమోగ్లోబిన్‌కి ఎలాగైతే లింక్ ఉందో అలాగే ఐరన్‌కి, విటమిన్ సి కూడా అంతే లింక్ ఉంది. ఐరన్ లోపంతో హిమోగ్లోబిన్ లోపం ఏర్పడినట్టుగానే ఒంట్లో విటమిన్ సి తగినంత మోతాదులో లేకపోతే మీరు తినే ఆహారంలో ఉన్న ఐరన్‌ని మీ శరీరం స్వీకరించలేదు. అందుకే ఐరన్ ఫుడ్స్ తీసుకునే క్రమంలో విటమిన్ సి పుష్కలంగా ఉండే ఆరెంజెస్, నిమ్మరసం, స్ట్రాబెర్రీ పండ్లు, టమాటాలు వంటివి ఆహారంలో ఒక భాగం చేసుకోవడం మర్చిపోవద్దు.

# సీతాఫలంతో క్యాన్సర్ కణాలకి చెక్



ఆరోగ్య పరిరక్షణ కోసం నిత్యం పండ్లను కూడా ఆహారంలో భాగం చేసుకోవాలి. వాటితో ఎన్నో రకాల ఆరోగ్య ప్రయోజనాలు పొందడంతో పాటు సమస్యలను నివారించవచ్చు. ఎందుకంటే పండ్లలో మానవ శరీరానికి కావలసిన ఎన్నో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అలాంటి పండ్లలో సీతాఫలం కూడా ఒకటి. సీతాఫలం తినడం వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు కలుగుతాయి.

సీతాఫలంలో మానవ శరీరానికి అవసరమైన విటమిన్స్, మినరల్స్, ఇతర ప్రయోజనకర పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ కారణంగా సీతాఫలం మన ఆరోగ్యాన్ని రక్షించగల శక్తిని కలిగి ఉంటుంది.

సీతాఫలంలో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు మన శరీర రోగనిరోధక శక్తిని మెరుగుపరిచి సీజనల్ వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తాయి.

అలాగే ఫైబర్‌ని ఎక్కువగా కలిగిన ఈ ఫలాలు శరీర జీర్ణవ్యవస్థను మెరుగుపరిచి మలబద్ధకం, అజీర్తి, కడుపు మంట వంటి జీర్ణ సంబంధ వ్యాధులను నివారిస్తాయి.

ఇంకా సీతాఫల్‌లోని అసిమైసిన్, బులాటాజిమ్ అనే యాంటీఆక్సిడెంట్లు క్యాన్సర్ నిరోధకాలుగా పనిచేస్తాయి. ఫలితంగా శరీరంలో ఏవైనా క్యాన్సర్ కణాలు ఏర్పడినా వాటిని నివారిస్తాయి.

ఇవే కాక ఈ పండ్లలో మెగ్నిషియం, పొటాషియం వంటి మినరల్స్ కూడా ఉన్నందున ఇవి గుండె పనితీరును మెరుగుపరుస్తాయి. అదనంగా గుండె సంబంధింత సమస్యలను నిరోధిస్తాయి.

# బంగాళ దుంపలతో అప్పడాలు.. తయారు చేసుకోండిలా!



బంగాళాదుంపలతో తినే కూరలే కాదు చిరుతిళ్లు కూడా చాలా ఉన్నాయి. మార్కెట్లలో లభించే లేస్ వంటి చిప్స్ లలోనే కాదు బిస్కెట్ల తయారీలోనూ బంగాళాదుంపలను వాడుతున్నారు. ఆలు గడ్డలతో తయారు చేసే ఫ్రెంచ్ ఫ్రైస్ టేస్ట్ గురించైతే ఇక ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పేరు వింటేనే నోట్లో నీళ్లూరిపోతాయి. ఇవన్నీ కాదు గానీ ఇంట్లోనే బంగాళా దుంపలతో అప్పడాలు తయారు చేసుకుని వాటిని వేడివేడి నూనెలో వేయించి పప్పు, సాంబార్ రైస్‌లో నంచుకుని తింటే ఎలా ఉంటుంది? ఒక్కసారి ఊహించుకోండి. ఇంకెం దుకు లేటు? ఇలా తయారు చేసేసుకోండి మరి.

బంగాళ దుంపల అప్పడాల తయారీకి కావలసిన పదార్థాలు:

పెద్ద బంగాళాదుంపలు-1కిలో, ఉప్పు-3 టీ స్పూన్లు, నూనె-డీప్ ఫ్రైకి తగినంత

**తయారీ విధానం:** బంగాళదుంపలపై పొట్టును శుభ్రంగా చెక్కు తీసేసి నీటిలో వేసుకోవాలి. ఒక్కొక్క దుంపను తీసుకుని స్లైసర్‌తో చిన్న చిన్న స్లైస్ లుగా కట్ చేసుకుని వాటిని నీటిలో వేసి కడగాలి.

మరో గిన్నెలో నీరు పోసి అందులో కొద్దిగా ఉప్పువేసి వేడి చేయాలి. అవి వేడయ్యాక స్లైస్‌గా చేసిన బంగాళదుంప ముక్కలను వేసి రెండు నిమిషాలు ఉడకించాలి.

ఆ నీటిని వడగట్టి శుభ్రంగా ఉన్న కాటన్ వస్త్రాన్ని తీసుకుని బంగాళదుంప స్లైస్‌లను ఒక్కొక్కటిగా దానిపై వడియాల మాదిరిగా ఉంచి ఎండలో పెట్టాలి. లేదా ఫ్యాన్ కిందైనా పూర్తిగా ఎండేంతవరకూ ఆరనివ్వాలి. కానీ ఎండలో పెడితే అవి పూర్తిగా ఆరతాయి.

ఇలా తడి లేకుండా ఆరబెట్టిన లేదా ఎండబెట్టిన బంగాళాదుంప స్లైస్‌లను డబ్బాలో గాలి తగలకుండా వేసి నిల్వ ఉంచుకోవాలి. ఇవి 6 నెలల వరకూ తాజాగా ఉంటాయి. ఎంతో సింపుల్‌గా ఇలా ఆలూ అప్పడాలను తయారు చేసుకుని అన్నం తినేటపుడు నూనెలో వేయించుకుని తింటే ఆ రుచే వేరు.

# కొబ్బరినూనెతో వంట చేస్తే సూపర్ బెనిఫిట్స్



కొబ్బరినూనెతో వంట అనగానే ఛీ అలా ఎవరు తింటారు అనుకున్నారు కదూ. కానీ మనం రోజూ వంటల్లో వాడే సన్ ఫ్లవర్, పామాయిల్, వేరుశెనగ నూనెల కంటే కొబ్బరినూనెతో తయారు చేసే వంటతినడం ఆరోగ్యానికి చాలా మంచిది. కేరళ రాష్ట్రం వైపు ఎక్కువగా కొబ్బరినూనెనే వంటలో వాడుతారు. ఇందులో 90 శాతం సంతృప్త కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. ఇతర వంట నూనెలల్లో ఇవి నామమాత్రంగానే ఉంటాయి. కొబ్బరి నూనెలో ఉండే లారిక్ ఆమ్లం శరీరంలో పేరుకుపోయిన కొవ్వుని కరిగించడంలో ప్రధాన పాత్ర పోషిస్తుంది.


ఊబకాయాన్ని తగ్గించడంలో కొబ్బరినూనెకు సాటి మరొకటి లేదు. సోయాబీన్ నూనెతో పోల్చితే కొబ్బరినూనెకే కొవ్వును కరిగించే శక్తి ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా పొట్టను తగ్గించడంలో కొబ్బరినూనె సహాయపడుతుంది. శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను కరిగించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది.

కొబ్బరి నూనె వంటలో ఉపయోగించడం వల్ల జీర్ణక్రియ మెరుగవుతుంది. కొబ్బరినూనెలో లభించే ఆరోగ్యకరమైన కొవ్వులు జీర్ణ వ్యవస్థలోని చెడు బ్యాక్టీరియాను నాశనం చేస్తాయి. అలాగే కడుపులో మంటను కూడా తగ్గిస్తాయి.

మూర్ఛ, అల్జీమర్స్ వంటి వ్యాధులను నివారించాలంటే కొబ్బరినూనెతో చేసిన వంటకాలు తినడం మంచిది. అలాగని రెండు, మూడు గరిటల నూనెను ఒకేసారి వాడకూడదు. ఒకటిరెండు టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనెను వినియోగించి ఆహారాన్ని తయారు చేసుకోవాలి.

కొబ్బరి నూనెలో ఉండే లారిక్ యాసిడ్ దంతాల పటుత్వాన్ని పెంచుతాయి. ముఖ్యంగా మెదడు పనితీరును కొబ్బరి నూనె మెరుగుపరుస్తుంది. అందుకే కొబ్బరినూనెతో చేసిన వంటకాలు తినేవారిలో తెలివితేటలు ఎక్కువగా ఉంటాయి.

# మీరు తరచుగా తలనొప్పితో బాధపడుతున్నారా?



మనిషి పుట్టిన తర్వాత అనారోగ్యానికి గురికావడం సర్వసాధారణం. అదేవిధంగా చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు కూడా తలనొప్పి వస్తుంది. ఈ నొప్పి ఏ పనిపైనా స్పష్టంగా ఆలోచించడానికి అనుమతించదు. అందుకే తలనొప్పి వచ్చిన వెంటనే తగిన మాత్ర కోసం వెతకడం ప్రారంభిస్తాం. కానీ అది తప్పు. తలనొప్పులు జీవితంలో ఒక్కసారైనా రావనేది ఉండదు. ప్రతిసారీ మాత్రలు వేసుకోవడం శరీరానికి మంచిది కాదని వైద్యులు సూచిస్తున్నారు. బదులుగా తలనొప్పి, దాని దుష్ప్రభావాల నుండి బయటపడటానికి మరింత శక్తివంతమైన హోం రెమెడీస్ కోసం వెళ్లడం మంచిది.

తలనొప్పి అనేక కారణాల వల్ల రావచ్చు. అయితే మీరు దానిని గుర్తించి దానికి తగిన పరిష్కారాన్ని కనుగొనాలి. చాలా సార్లు మనం ఎండ, వేడి, శబ్దం మొదలైన వాటి వల్ల తీవ్రమైన తలనొప్పి సమస్యను ఎదుర్కొంటాము. కొన్నిసార్లు తలనొప్పి అధిక శరీర ఉష్ణోగ్రత లేదా పిత్త ప్రభావం కారణంగా కూడా కనిపిస్తుంది. కొంతమందికి చల్లని వాతావరణం అంటే వర్షాకాలం, చలికాలం లేదా ఏసీ నుంచి సైనస్ తలనొప్పి వస్తుంది. ఇలాంటి అనేక సమస్యలకు హోం రెమెడీస్‌తో పరిష్కారం లభిస్తుంది. ఇవి ఆరోగ్యానికి హాని కలిగించకుండా తలనొప్పి నుంచి ఉపశమనం కలిగిస్తాయి.

తరచూ తలనొప్పి వచ్చిన ప్రతిసారీ తులసి ఆకులను ఒక కప్పు నీటిలో వేసి మరిగించాలి. అందులో తేనె కలుపుకుని తాగితే తలనొప్పి తగ్గుతుంది.

శరీర ఉష్ణోగ్రత వల్ల తలనొప్పి వస్తుంటే, మజ్జిగ లేదా మంచినీళ్లు తాగడం లేదా మీ ఇంట్లో పటిక నూనె ఉన్నట్లయితే దానిని తలకు, పాదాలకు రాసుకుంటే తలనొప్పి సమస్య నుంచి బయటపడవచ్చు.

దీనికి మరో అద్భుతమైన రెమెడీ లవంగాలు. మీరు దానిని పాన్‌లో కొద్దిగా వేడి చేసి, ఆపై ఈ వేడి లవంగ మొగ్గలను శుభ్రమైన రుమాలులో చుట్టండి. కొంత సమయం పాటు దాని వాసనను ఆస్వాదించండి. ఇలా చేయడం వల్ల తలనొప్పి చాలా త్వరగా తగ్గిపోతుంది. ఇది చిన్న పిల్లలకు కూడా చేయవచ్చు. అంతే కాకుండా లవంగం, కొబ్బరినూనె కలిపి ఆ మిశ్రమాన్ని నుదుటిపై రాసుకుని జజ్జి పాలలో లవంగం ఉప్పు కలిపి తాగితే తలనొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.

ఎండుమిర్చి, పుదీనాతో టీ తయారు చేసి తాగడం వల్ల కూడా తలనొప్పి నుంచి బయటపడవచ్చు. లేదా రోజూ తీసుకునే టీలో కొన్ని పుదీనా ఆకులు, మిరియాల పొడి వేసి బాగా మరిగించి తాగవచ్చు.

తమలపాకులను మిశ్రమం లేకుండా తీసుకుంటే తలనొప్పి కూడా తగ్గుతుంది.

6-7 ఎండుద్రాక్షలను ఉదయం లేదా రాత్రి లేదా రెండుసార్లు తీసుకుంటే తరచుగా వచ్చే తలనొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా ఒక నెల రోజులు ఆగకుండా రోజూ చేయాలి. ఇది జీర్ణక్రియను కూడా సులభతరం చేస్తుంది. కొన్నిసార్లు జీర్ణక్రియ బలంగా లేనప్పుడు కూడా తలనొప్పి కనిపిస్తుంది.

మరో సింపుల్ హోం రెమెడీ ఏంటంటే.. ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో నిమ్మరసం కలుపుకుని తాగాలి. ఇది తలనొప్పి నుంచి ఉపశమనం కలిగిస్తుంది. కొన్నిసార్లు కడుపులో గ్యాస్‌తో తలనొప్పి వస్తుంది. అందుకే దీనిని తగ్గించుకోవడానికి నిమ్మరసం, గోరువెచ్చని నీరు చాలా ఉపయోగపడతాయి.

తలనొప్పి నుంచి ఉపశమనం పొందేందుకు తులసి, అల్లం మంచి పదార్థాలు. ఈ రెండూ తలనొప్పిని తగ్గిస్తాయి. తులసి ఆకు, అల్లం రసం కలపండి. తర్వాత దీన్ని నుదుటిపై రాసుకుంటే తలనొప్పి తగ్గుతుంది. దీనిని తినవచ్చు. కానీ తలకు అప్లై చేయడం వల్ల ఎక్కువ ఫలితాలు వస్తాయి.

ఇవన్నీ కాకుండా మరో ఎఫెక్టివ్ హోం రెమెడీ చింతపండును నుదుటిపై రుద్దడం. ఇలా చేయడం వల్ల తలనొప్పి త్వరగా తగ్గిపోతుంది.

జాజికాయ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని మీకు తెలిసి ఉండవచ్చు. అంతే కాకుండా మీకు తలనొప్పి వచ్చినా, జాజికాయ పొడిని వేడి నీటిలో కలిపి తీసుకుంటే తలనొప్పి నుంచి ఉపశమనం పొందవచ్చు.

# కూరల్లో సాధారణ ఉప్పుకి బదులు దీనిని వాడండి



ఇప్పుడు ఏ వయసువారిని కదిలించినా ఒళ్లు నొప్పులు, కాళ్ల నొప్పులు, కీళ్ల నొప్పులు అంటుంటారు. ఒకప్పుడు వయసు పైబడిన వారిలో కనిపించే అనారోగ్య సమస్యలు ఇప్పుడు యుక్తవయసైనా రాకుండానే వచ్చేస్తున్నాయి. అందుకు కారణాలు ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మన తినే ఆహారం, జీవనశైలే కారణం. ఉప్పు లేకపోతే ఏ వంటకూ రుచి ఉండదు. అలాంటి ఉప్పు కూడా ఇప్పుడు కల్తీ అయిపోతుంది. అయోడిన్ ఉన్నది వాడాలో లేనిది వాడాలో కూడా కన్ఫ్యూజనే. మన పెద్దలు కల్లుప్పు (గళ్ల ఉప్పు) వాడేవారు కాబట్టి వాళ్లకు నొప్పుల పరంగా ఇబ్బందులు వచ్చేవి కాదు.

ఇప్పుడు ఒళ్లు నొప్పులు వస్తున్నాయంటే వైద్యులు కూడా కొన్నిరకాల ఆయుర్వేద ఉప్పులను వాడాలని సూచిస్తున్నారు. పింక్ సాల్ట్, బ్లాక్ సాల్ట్ ఇలా రకరకాల ఉప్పులను తయారు చేస్తున్నారు. సాధారణ ఉప్పు కంటే నల్ల ఉప్పును ఆహారంలో తీసుకుంటే మంచిదని నిపుణులు కూడా సూచిస్తున్నారు.

ఇది ప్రత్యేకంగా విడిగా తీసుకోవాల్సిన పనిలేదు. సాధారణంగా కూరల్లో ఉప్పును ఎలా వేస్తామో దానికి బదులు నల్ల ఉప్పును వేస్తే చాలు. ఈ ఉప్పును వాడితే జీర్ణ సమస్యలు తగ్గుతాయి. కడుపుబ్బరం, గ్యాస్, అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యలకు బాగా పనిచేస్తుంది.

కండరాల నొప్పులు, గుండెల్లో మంట, కాలి పిక్కలు పట్టేయడం వంటి సమస్యలను కూడా నల్ల ఉప్పు తగ్గిస్తుంది.

అధిక రక్తపోటు (హైబీపీ) ఉన్నవారికి నల్ల ఉప్పు మంచి ఔషధంలా పనిచేస్తుంది. దీనివల్ల రక్తం పలుచబడటంతో పాటు.. రక్తనాళాల్లో రక్తం గడ్డకట్టకుండా కూడా ఉంటుంది. గుండెజబ్బుల ప్రమాదం కూడా తగ్గుతుంది.

నల్ల ఉప్పును రోజూ తీసుకుని ఆహారంలో కలిపి తినడం వల్ల రక్తహీనత సమస్య తగ్గడంతో పాటుగా.. సైనస్, దగ్గు, జలుబు, ఇతర శ్వాసకోశ సమస్యల నుంచి కూడా విముక్తి లభిస్తుంది. అంతేకాదు షుగర్ లెవల్స్ కూడా అదుపులో ఉంటాయని నిపుణులు చెబుతున్నారు.

## శంకరమఠంలో జరుగుతున్న సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణ మహోత్సవాల్లో పాల్గొన్న ఎంవీవి సత్యనారాయణ



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖపట్నం శంకరమఠంలో జరుగుతున్న శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి షష్టి మహోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాలలో మొదటి రోజున శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణం మహోత్సవం కనుల పండుగగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవాల భాగంగా విశాఖ పార్లమెంట్ సభ్యులు, వైసీపీ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవీవి సత్యనారాయణ స్వామివార్లను దర్శించుకున్నారు. ఈ క్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు ఎంవివికి దర్శనం అనంతరము తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో శ్రీ శంకరమఠం అధ్యక్షుడు డాక్టర్ టి.రవిరాజు దంపతులు, కార్యదర్శి అచ్యుత రామయ్య కంభంపాటి భాస్కర్ భక్తులు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# అక్కరమాని విజయనిర్మల ఎవరు?



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అక్కరమాని విజయనిర్మల సాధారణ మధ్య తరగతి కుటుంబానికి ఒక మహిళ ఆమె విద్యాభ్యాసమంతా సాధారణ ప్రభుత్వ పాఠశాలల్లోనే జరిగింది చిన్ననాటి నుంచి పట్టుదలతో పనిచేసే తత్వం ఆమె నైజం కీర్తిశేషులు ఉత్తరాంధ్ర యాదవ సంఘం నాయకులు అక్కరమాని అప్పల నాయుడు గారు కుమారుడు అక్కరమాని వెంకటరావు గారిని వివాహం చేసుకుని సాధారణ గృహిణిగా ఇంట్లోనే ఉండే ఆమె అనుకోని సందర్భంలో భీమిలి మున్సిపాలిటీలో 25వ డివిజన్ నుంచి కౌన్సిలర్‌గా పోటీ చేయాల్సి ఉన్న పరిస్థితులు వచ్చినప్పుడు పోటీకి దిగినప్పుడు కూడా భయం లేకుండా రాజకీయాలను ఆకళింపు చేసుకుని కౌన్సిలర్‌గా విజయం సాధించి 25వ డివిజన్‌కి అనేక మైనటువంటి సేవలందించి భీమిలి మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. ఆమె అనుకోని పరిస్థితుల్లో రెండు సంవత్సరాల పాటు భీమిలి మున్సిపాలిటీ చైర్ పర్సన్‌గా కొనసాగారు అదే సమయంలో వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి పరిపాలన విధానాన్ని చూసి వైయస్సార్ కుటుంబం పై ప్రేమాభిమానాలు పెంచుకున్నారు. అదే సమయంలో రాజశేఖర్ రెడ్డి మరణం ఆమె మనసులో వైయస్సార్ కుటుంబం పట్ల ఆసక్తిని కలగజేసి సోనియా గాంధీ పెట్టినటువంటి అక్రమ కేసులను వైయస్సార్ కుటుంబం చాలా ఇబ్బందులు పడుతున్న సమయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం దశలోనే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీనీ, అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి బావ వైయస్ షర్మిల భర్త బ్రదర్ అనిల్ చేతుల మీదగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆమె పార్టీకి విధేయులుగా ఒకసారి ఎంపీగా పోటీ చేయడానికి అనుకూల పరిస్థితులు ఉన్నప్పటికీ కూడా అనుకోని సమయంలో వైఎస్ విజయమ్మ విశాఖ లోకసభ స్థానం నుంచి పోటీ చేయాల్సిన పరిస్థితి ఏర్పడినప్పుడు అప్పటి పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్ సుబ్బారెడ్డి ఈసారికి అవకాశం లేదని చెప్పినప్పటికీ కూడా పార్టీకి విధేయులుగా పనిచేస్తూ మరొక అవకాశం కోసం ఎదురు చూశారు. కర్రి సీతారాం భీమిలి నుంచి అసెంబ్లీ బరిలో ఉన్నప్పుడు ఆయన విజయం కోసం అహర్నిశలు కష్టపడి అనుకోని సమయంలో కర్రి సీతారాం అపజయం పాలు అయినప్పుడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష హోదాలో ఆంధ్రప్రదేశ్‌లో కొనసాగుతున్న సమయంలో విజయనిర్మల భీమిలి నియోజకవర్గం అదనపు సమన్వయకర్తగా బాధ్యతలు చేపట్టి తనదైన శైలిలో భీమిలి నియోజకవర్గంలో రాష్ట్ర విద్యా శాఖ మాత్యులు గంటా శ్రీనివాసరావుపై అనేక పోరాటాలు చేశారు. అప్పటి ప్రభుత్వం చేసినటువంటి అవినీతి అక్రమాలపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు అనేక ధర్నా కార్యక్రమాలలో పాల్గొన్న వీర మహిళ. ఆమెను భీమిలి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ మరవదు అనుకోని సమయంలో 2019 ఎన్నికల సమయంలో విశాఖ తూర్పు నుంచి బరిలో దిగి వలసిన సమయం వచ్చినప్పుడు ఆమె తెలుగుదేశం పార్టీ కంచుకోట అయినటువంటి విశాఖ తూర్పు నుంచి బరిలో దిగి గట్టిపోటీ ఇచ్చినప్పటికీ అపజయం పాలైనప్పుడు ఆమె ధైర్యసాహసాలతో విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్తగా ఇప్పటికీ కూడా ప్రజలకు అందుబాటులో ఉంటున్న నాయకురాలు. మనందరి అక్క, చెల్లెమ్మ అక్కరమాని విజయనిర్మలకు పదవులతో పనిలేదు. ప్రజలే ముఖ్యమని అనుకునేటటువంటి కుటుంబం నుంచి వచ్చిన మనిషిగా ఆమె ప్రతి ఒక్కరి కష్టం తెలిసిన మనిషి.

## బిగ్ బాస్ విన్నర్‌గా చరిత్ర సృష్టించిన పల్లవి ప్రశాంత్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): 105 రోజుల పాటు సాగిన ఆటలో పల్లవి ప్రశాంత్‌ని విజయం వరించింది. అమర్ దీప్ రన్నరప్ టైటిల్‌తో సరిపెట్టుకోగా ప్రశాంత్‌కి బిగ్ బాస్ సీజన్ 7 టైటిల్ దక్కింది.

బిగ్ బాస్ సీజన్ 7 విజేతగా చరిత్ర సృష్టించాడు పల్లవి ప్రశాంత్. తెలుగులోనే కాకుండా దేశ చరిత్రలో ఒక కామన్ మెన్ బిగ్ బాస్ విన్నర్ కావడం ఇదే తొలిసారి.

# జిందాల్ స్టీల్‌తో చీకటి ఒప్పందం బయటపెట్టాలి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): కేంద్ర ప్రభుత్వం స్టీల్‌ప్లాంటును దెబ్బతీసే కుట్రలు ఆపాలి అంటూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం జిందాల్ స్టీల్‌తో జరిగిన చీకటి ఒప్పందాన్ని బహిర్గతం చేసి, విశాఖ ఉక్కును పూర్తి స్థాయి సామర్థ్యంతో నడిపే చర్యలు వెంటనే చేపట్టాలని జగదాంబ ఎన్‌పిఆర్‌లో జరిగిన ప్రెస్‌మీట్‌లో సిపిఎం విశాఖ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది.

విశాఖ ఉక్కును స్ట్రాటజిక్ సేల్ పేరుతో 100శాతం అమ్మకానికి పెట్టిన కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్లాంటును, కార్మికులను సంక్షోభంలోకి నెడుతోంది. సంవత్సరానికి 2లక్షల టన్నుల ఉత్పత్తి చేసే బ్లాస్ట్ ఫర్నేస్ 3ని గత 2 సంవత్సరాలుగా మూసి వేసింది. సంవత్సరానికి కోటి టన్నులు ఇనుప ఖనిజం ప్లాంటుకు అవసరం. దీనిని కిరండోల్ బచేరీ బైలదిల్లా గనుల నుండి ఇంతవరకు సరఫరా చేసేవారు కానీ ఈ సంవత్సరం 40లక్షల టన్నుల మాత్రమే సరఫరా చేసారు. ఈ గనులు ప్రైవేటు వారికి ఇచ్చి స్టీల్‌ప్లాంట్‌కు బల్లారి కుమారస్వామి, దోనమలై గనుల నుండి ఖనిజం తెచ్చుకోమంటున్నది. దీని వలన రవాణా ఖర్చు, ఉత్పత్తి ఖర్చు పెరిగి ప్లాంటు నష్టాల్లోకిపోతోంది.

బ్లాస్టఫర్నేస్‌ను నడపాలనే పేరుతో జిందాల్: స్టీల్‌తో రహస్య మంతనాలు జరుపుతోంది. ప్లాంటును ప్రైవేటుకు కట్టబెట్టే కుట్ర కొనసాగిస్తోంది. ఎందుకు బైలదిల్లా గనుల నుండి ఖనిజం ఇవ్వరు? జిందాల్‌ను ఎందుకు రంగంలోకి దించుతున్నారు? ఈ వివరాలు వెంటనే బహిర్గతం చేయాలని సిపిఎం డిమాండ్ చేస్తోంది.

ఇన్ని కష్టాల్లోను ఈ సంవత్సరం గత 9నెలల్లో ఏప్రిల్ నుండి డిసెంబరు వరకు ప్లాంటు 19వేల కోట్లు టర్నోవర్ సాధించింది. కానీ! 4500మంది ఎగ్జిక్యూటివ్స్‌కి ఈ నెల 50% మాత్రమే జీతాలు చెల్లించారు. నాన్ ఎగ్జిక్యూటివ్‌కు జీతాలు కష్టమని బెదిరిస్తున్నారు. కాంట్రాక్టు కార్మికులకు జీతాలు ఇవ్వడం లేదు. 19000 కోట్ల టర్నోవర్‌కు గానే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సంవత్సరానికి 250 కోట్లు జిఎస్‌టి చెల్లించింది. ఎన్ఎండిసికి 2000 కోట్లు అప్పులు తీర్చారు. బ్యాంకులకు రుణాలు, వడ్డీలు కడుతున్నారు. కానీ! సంస్థను నడిపిస్తున్న ఉద్యోగులను ఎండగడుతున్నారు.

ఎవరికి ప్రాధాన్యత నివ్వాలి! ఉత్పత్తి చేస్తున్న ఉద్యోగులకు, కార్మికులకు ఇవ్వాలి. నెలకు ఉద్యోగులకయ్యే జీతం 86 కోట్లు మాత్రమే. దీనికి డబ్బులు లేవంటున్నారు. జిఎస్‌టి 250 కోట్లు కట్టడానికి మాత్రం నిధుల సమస్య లేదా? ఇది కావాలని చేస్తున్న కుట్ర. మాకు 5000 కోట్లు వర్కింగ్ క్యాపిటల్ ఇవ్వండి. గనులు, ముడిసరుకు ఇవ్వండి. పూర్తి స్థాయి సామర్థ్యంతో ప్లాంటును నడవనివ్వండి. సంవత్సరంలో సంస్థను లాభాల బాట పట్టిస్తామని కార్మికులు అడుగుతున్నారు. ఎందుకు ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. అదానీ, అంబానీ వంటి కార్పొరేట్లకు 16లక్షల కోట్లు రుణమాఫీ చేయడానికి చేతులు వచ్చాయి. లక్షమందికి ఉపాధి కల్పిస్తున్న విశాఖ ఉక్కుకు మాత్రం కేవలం 5వేల కోట్లు ఇవ్వడం లేదు.! ఇది ద్రోహం కాదా!

కేంద్రం ఇంత ద్రోహానికి పూనుకుంటే ఎందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నిలదీయడం లేదు? ప్లాంటును కాపాడే కృషి చేయడం లేదు? మీకు బాధ్యత లేదా? అని ప్రశ్నిస్తున్నాము. బిజెపి మిత్రపక్షం జనసేన, జనసేన మిత్రపక్షం తెలుగుదేశం పార్టీలు కూడా ప్లాంటు రక్షణకు చిత్తశుద్ధితో కృషి చేయాలి.

జగన్‌మోహన్‌రెడ్డి, చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్ గార్లు ముగ్గురూ ఈ రాష్ట్ర ప్రజల ప్రయోజనాలే మాకు ముఖ్యం. అందుకే మా పయనం అంటున్నారు. స్టీల్‌ప్లాంటు, ప్రభుత్వరంగాన్ని కాపాడుకుండా రాష్ట్ర ప్రయోజనాలు ఎలా సాధ్యం. కనుక ఈ పార్టీలు తమ రాజకీయ ప్రాధాన్యతలను ప్రక్కనపెట్టి కేంద్ర మోడీ ప్రభుత్వాన్ని నిలదీయాలి. స్టీల్‌ప్లాంటు రక్షణకు పార్లమెంటు లోపల, బయట ఉద్యమం నిర్వహించాలని సిపిఎం డిమాండ్ చేస్తున్నది.

కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్లాంటును జిందాల్, ఇతర ప్రయివేటు శక్తులకు కట్టబెట్టే కుట్రలను ఆపి, ప్లాంటును పూర్తిస్థాయి సామర్థ్యంలో నడిపే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాము. లేని పక్షంలో ప్రజా ప్రతిఘటన, తగిన మూల్యం చెల్లించుకోకతప్పదని హెచ్చరిస్తున్నాము.

స్టీల్‌ప్లాంట్ రక్షణ కొరకు కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యంలో జివియంసి వద్ద జరుగుతున్న దీక్షలకు ఈ నెల 27వ తేదితో 1000 రోజులు పూర్తి అవుతుంది. ఈ సందర్భంగా 27వ తేదిన ఉదయం 10 గంటలకు రైల్వే డిఆర్ఎం ఆఫీస్ నుండి జివియంసి దీక్షా శిబిరం వరకు భారీ ప్రదర్శన జరుగుతుంది. ఈ ప్రదర్శలో కార్మికులు, ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని మోడీ ప్రైవేటీకరణ విధానాలపై పోరాడాలని కోరారు.

## ఘనంగా పింఛనుదారుల దినోత్సవం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగరంలోని సుబ్బులక్ష్మి నగర్‌లోని రైల్వే న్యూకాలనీ, శ్రీ కన్యా థియేటర్‌లోని వీఆర్ ఫంక్షన్ హాల్‌లో రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెన్షనర్స్ డే వైభవంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో 500 మందికి పైగా రిటైర్డ్ రైల్వే ఉద్యోగులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ పర్సనల్ అధికారి మహాపాత్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా పింఛనుదారుల సంఘం ప్రధాన కార్యదర్శి వేగి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా పింఛనుదారుల సంఖ్య భారీగా పెరిగిందన్నారు. కరోనా లాక్‌డౌన్ సమయంలో, సుమారు 18 నెలల పాటు మూడు విడతల డియర్‌నెస్ అలవెన్స్ నిలిపివేయబడిందని దానిని సత్వరమే చెల్లించమని ఆయన సమావేశం ద్వారా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని కోరారు. దీంతోపాటు 65 ఏళ్లు, 70 ఏళ్లు, 75 ఏళ్లు, 80, 90 ఏళ్లు పైబడిన పింఛనుదారులందరికీ 5% అదనంగా పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో చాలా ముఖ్యమైన అంశాలు చర్చకు వచ్చాయి. కార్యక్రమంలో పింఛన్‌దారులకు రక్తపరీక్షలు, షుగర్ పరీక్షలు చేశారు. 500 మందికి పైగా పెన్షనర్లు ఈ స్క్రీనింగ్ ప్రోగ్రామ్‌ను ఉపయోగించుకున్నారు.

# విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, పీస్ రేటు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు, షిఫ్ట్ ఆపరేటర్లు, మీటర్ రీడర్స్, సెక్షన్ ఆపరేటర్, స్టోర్స్‌లో పనిచేస్తున్న హమాలీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎపిఇపిడిసిఎల్ ఎస్ఇ ఆఫీస్ వద్ద (గ్రీన్‌పార్క్ ఎదురుగా) యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటీయు) ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటీయు) అధ్యక్షులు ఆర్‌కెఎస్‌వి కుమార్ మాట్లాడుతూ జగన్‌మోహ్మన్‌రెడ్డి తమ పాద యాత్రలోనూ, అసెంబ్లీలోనూ విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు, మీటర్ రీడర్స్ విపరీత దోపిడీకి గురి అవుతున్నారని, తాను అధికారంలోనికి వస్తే దళారి వ్యవస్థను రద్దు చేసి కాంట్రాక్ట్ కార్మికులందరినీ దశల వారీగా సంస్థలో విలీనం చేస్తామని హామీ ఇచ్చారన్నారు. కానీ నాలుగున్నర సంవత్సరాలు గడిచినా నేటికి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించలేదన్నారు. మీటరు రీడర్స్‌కు పీసురేటు విధానాన్ని రద్దు చేసి నెలవారీ జీతాలు చెల్లించాలని కోరారు. గతంలో మాదిరిగానే 15రోజులు బిల్లింగ్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, పని దినాల కుదింపును వెంటనే ఆపాలని కోరారు. స్టోర్స్‌లో పనిచేస్తున్న హమాలీలకు పెరిగిన ధరలకు అనుగుణంగా రేట్లు పెంచుతూ నెలవారీ జీతాలు పెంచాలన్నారు. వీరందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని, అర్హత బట్టి సంస్థలో విలీనం చేయాలని కోరారు.

గత అనేక సంవత్సరాల నుండి తమ ప్రాణాలకు తెగించి పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని వీరందరికీ అప్పటి వరకూ డైరెక్ట్ పేమెంట్ ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, కొత్తగా నియమించిన షిఫ్ట్ ఆపరేటర్స్‌కు పాత ఆపరేటర్స్‌తో సమానంగా జీతాలు చెల్లించాలని డిమాండ్ చేసారు. అర్హత గల వాచ్‌మెన్‌లను హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం షిఫ్ట్ ఆపరేటర్లుగా నియమించాలన్నారు.

స్మార్ట్ మీటర్లు పెట్టే ప్రతిపాదనను విరమించాలని, మీటర్ రీడర్స్‌కు కనీస వేతనాన్ని అమలు చేయాలని, వీరిలో ఐటిఐ క్వాలిఫికేషన్ ఉన్న వారిని ఆపరేటర్స్‌గా నియమించాలని, మిగిలిన వారిని ఇఆర్‌ఓ, సబ్ డివిజన్‌ల ఆఫీస్‌ల్లో ఉపయోగించుకోవాలన్నారు. జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కారించాలని లేని యెడల భవిష్యత్‌లో రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపడతామన్నారు. ఈ ధర్నా అనంతరం ఎస్.ఇ. ఇన్‌చార్జ్‌కి వినతి పత్రం ఇచ్చారు.

ఈ ధర్నా కార్యక్రమంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేపాడ సత్యనారాయణ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.సత్యారావు, ప్రేమ్ చంద్రశేఖర్, షిఫ్ట్ ఆపరేటర్ నాయకులు ఎన్.అవతారం, మీటర్ రీడర్స్ నాయకులు పోలరావు, కనకరాజు, అప్పారావు, రాజు, భాను, స్టోర్స్ హమాల్సీ కనకరాజు, శ్రీనువాస్ తదితరులు పాల్గొన్నారు.

# తూర్పు మధ్య రైల్వే తోప్‌చాంచిలో గ్రాండ్ పెన్షనర్స్ డే



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆల్ ఇండియా రిటైర్డ్ రైల్వే మెన్స్ ఫెడరేషన్ తోప్‌చాంచి బ్రాంచ్‌లో చాలా సంతోషకరమైన వాతావరణంలో తన సమావేశాన్ని ముగించింది. ముఖ్య అతిథిగా కేంద్ర సహాయ ప్రధాన కార్యదర్శి జగ్జిత్ సింగ్ బహల్ హాజరయ్యారు. ప్రత్యేక అతిథులుగా కేంద్ర కార్యవర్గ సభ్యుడు చంచల్ కుమార్ సింగ్, కస్లీ దాస్ ముండా హాజరయ్యారు. ఈ వేడుకలో అతిథులను రాంచీ డివిజన్‌లోని తోప్‌చాంచికి చేరుకోగానే అర కిలోమీటరు మేర బ్యాండ్ బృందం పూల మాలలు, శాలువాలతో స్వాగతం పలికి గిరిజన నృత్యంతో వేదికపైకి చేరుకుంది. దాదాపు 250 మంది పింఛనుదారులు పాల్గొనగా, మహిళలు దాదాపు 70 మంది ఉన్నారు. గోమో మరియు హజారీబాగ్ సభ్యులు తమ ఉనికిని నమోదు చేసుకోవడం ద్వారా కార్యక్రమాన్ని తిలకించారు. స్వాగత ప్రసంగం. నకుల్ ప్రసాద్ అందించారు. ప్రధాన ప్రకటనలలో అన్సారీ జీ. బిందేశ్వరి ప్రసాద్, ఎస్కే ప్రసాద్, షమీమ్ అన్సారీ, అఖిలేష్ కుమార్ గుప్తా, టీపీపీ సింగ్ ముఖ్యులు. ఈ సమావేశంలో ముఖ్యంగా ధన్‌బాద్ నుండి. అఖిలేష్ గుప్తా, టికె దత్తా, ఎస్-ఎస్ రాయ్, ఎస్‌కె సింగ్, టిబిపి సింగ్, భువనేశ్వర్ ప్రసాద్, బర్నావాల్, ఆర్‌కె శ్రీవాస్తవ మరియు ఎహెచ్ ఖాన్ ఆహ్వానించబడ్డారు. ధన్‌బాద్‌లో ఒక శాఖను తెరవడానికి బహల్, అఖిలేష్ గుప్తాలకు అధికారం ఇచ్చారు. 80 ఏళ్లు నిండిన ఐదుగురు సభ్యులను శాలువాలు కప్పి సత్కరించారు. నకుల్ ప్రసాద్ ప్రశంసా పత్రం అందించారు.

# ఘనంగా జీసస్ ప్రేయర్ ఫెలోషిప్ కాలనీ క్రిస్టమస్ వేడుకలు - పాల్గొన్న ఎంవీవి సత్యనారాయణ





విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జీసస్ ప్రేయర్ ఫెలోషిప్, లోకల్ క్రిస్టియన్ ఫ్రెండ్స్ అధ్వర్యంలో క్రిస్టమస్ వేడుకలు ఆదివారం కెఆర్ఎం కాలనీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విశాఖ పార్లమెంట్ ఎంపి ఎంవివి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా మరొక వారం రోజుల్లో రాబోయే క్రిస్టమస్ వేడుకలలో భాగాంగా ముందుగా నిర్వహిస్తున్న కాలనీ క్రిస్టమస్ వేడుకలలో పాల్గొనటం సంతోషంగా ఉందని ప్రజలకు ఆ యేసు క్రీస్తు ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో వ్యాఖ్య, ప్రసంగీకులుగా తాడేపల్లి గూడెంకు చెందిన రెవ్. గాబ్రియేల్ సాల్మన్ వ్యవహరించగా, జార్జ్ ముల్లోర్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. వేడుకల్లో సండే స్కూల్ పిల్లలు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో జీసస్ ప్రేయర్ ఫెలోషిప్ చర్చ్ నిర్వాహకులు మాదే శ్యామల విజయ కుమార్, మదే కృపా పెనుయాల్, సరోజ ప్రవీణ్, ఏపిఐఐసీ డైరెక్టర్ మొల్లి అప్పారావు, వైఎస్సార్సీపీ నాయకులు కందిమల్ల రాజశేఖర్ పాల్గొన్నారు.

## బిసిల కోసం బిజెపి ఓ బి సి మోర్చా ధర్నా



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని బిజెపి ఓబిసి మోర్చా ఆధ్వర్యములో ధర్నా నిర్వహించారు.

కేంద్రప్రభుత్వం చట్టబద్ధతతో కూడిన ఒబిసి కమిషన్‌ని నియమించి ఒబిసి సమాజానికి వారి అభ్యున్నతికి రక్షణకు పని చేస్తోంది అన్నారు. కానీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చట్టబద్ధత లేని బిసి కమిషన్‌ని నియామకం చేసిందని ఆరోపించారు. ఈ రోజు వరకు బిసి కమిషన్‌కు విధివిధానాలు లేవన్నారు. నిధుల కేటాయింపు కూడా లేకుండా 56మంది వరకు బిసి ప్రజలను మోసం చేశారన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డి.పరమేశ్వర రావు, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కర్రి రామకృష్ణ, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కంచిపాటి సన్యాసి రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సత్యనారాయణ, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి రాజు , జిల్లా ప్రధాన కార్యదర్శులు బీవీస్ వర్మ, ఎంపీటీసీ చదరం నాగేశ్వరరావు, పట్టాభి ప్రసాదు, ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అలమండ శ్రీను, గొంతెన భక్త సాయిరాం, సైనిక్ సెల్‌రాష్ట్ర కో కన్వీనర్ హాగ్గాల హనుమంతరావు, ఒబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శులు పిట్ట దాసుబాబు, ఇర్రా అచ్చెము నాయుడు, నియోజకవర్గ కన్వీనర్లు బోడ్డేడ నాగేశ్వరరావు, మెడాపరెడ్డి శ్రీనివాస్, భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఉడా రమేష్, పాలమర శెట్టి నాగేశ్వరరావు, వేగినాయుడు, వనం సత్య నారాయణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గళ్ళా రాజేశ్వర రావు, ఐ టి సభ్యులు మళ్ళ కాళేశ్వరరావు, పట్టణ మండల అధ్యక్షులు నర్సింగ్ యాదవ్, నాగమణి వివిధ మండలాల అధ్యక్షులు, మోర్చా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## అంతర్ విశ్వవిద్యాలయాల ఖోఖో పోటీలకు అర్హత సాధించిన డైట్ విద్యార్థిని అలేఖ్య



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఈ నెల 16,17, తేదీలలో జరిగిన జె.యెన్.టి.యు. జి.వి అంతర కళాశాలల ఖో ఖో పోటీలలో స్థానిక దాడి ఇన్స్టిట్యూట్ అఫ్ ఇంజనీరింగ్, టెక్నాలజీ బి టెక్ రెండవ సంవత్సరము చదువుతున్న సి ఎస్ ఈ విద్యార్థి బి. అలేఖ్య గోల్డ్ మెడల్ సాధించి, డిసెంబర్ 26 నుండి 30 తేదీలలో చైన్నై సెంట్రల్ యూనివర్సిటీలో జరుగు అంతర్ విశ్వ విద్యాలయాల ఖో ఖో పోటీలలో పాల్గొంటున్నట్లు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ బి.సిహెచ్. శ్రీనివాసరావు తెలిపారు. తమ కళాశాల విద్యార్థి అంతర కళాశాలల పోటీలలో గోల్డ్ మెడల్ సాధించి, అంతర్ విశ్వవిద్యాలయాల ఖో ఖో పోటీలకు అర్హత సాధించడం పట్ల కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఆర్. వైకుంఠరావు, డీన్ అకాడెమిక్స్ డాక్టర్. కే.పార్వతి, డీన్ అకాడెమిక్స్ కో ఆర్డినేటర్ కృష్ణ నాగ్ మరియు కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది హర్షం వ్యక్తపరిచారు.

## ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియాది కీలకపాత్ర : జిల్లా ఎస్ పి దీపిక



**విజయనగరం, (విశాఖ సమాచారమ్):** ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియాది కీలకపాత్ర అని జిల్లా ఎస్ పి దీపిక అన్నారు. ఆమె ఛాంబర్‌లో వాజీ చానల్ ఎండీ గణపతినీడి శ్రీనివాసరావుతో కలసి వాజీ చానల్ ప్రచురించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ నాణ్యమైన, నమ్మకమైన, పారదర్శక వార్తాప్రసారాలు అందించే మీడియా ఎప్పుడూ సమాజంలో ప్రధాన పాత్ర పోషించి దిశానిర్దేశం చేస్తుందని అన్నారు.


విశాఖ సమాచారమ్
ప్రతులకు, ప్రకటనలకు
సెల్: 9393949345
8247526179


## రాష్ట్రస్థాయి బాడీ బిల్డింగ్ పోటీల్లో మిస్టర్ ఆంధ్ర-2023 టైటిల్ విజేతగా భాస్కర్






**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలో ఆదివారం రాత్రి స్థానిక వివి రమణ రైతు భారతీ కళ్యాణ మండపంలో జరిగిన మిస్టర్ ఆంధ్ర-2023 పోటీల్లో విశాఖకు చెందిన భాస్కర్ విజేతగా నిలిచారు. జాతీయ బాడీ బిల్డర్స్ ఫెడరేషన్ (ఐబీబీఎఫ్) గుర్తింపు పొందిన ది ఆంధ్ర బాడీ బిల్డర్స్ అసోసియేషన్, అనకాపల్లి బాడీ బిల్డర్స్ మరియు ఫిట్‌నెస్ అసోసియేషన్ సంయుక్తంగా శిలపరశెట్టి బాబీ ఆధ్వర్యంలో నిర్వహించిన మిస్టర్ ఆంధ్ర-2023, రాష్ట్రస్థాయి బాడీ బిల్డింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు ఉత్కంఠ భరితంగా సాగాయి. అనకాపల్లి వైకాపా పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలు ప్రారంభించారు. రాష్ట్రం నలుమూలల నుంచి గుర్తింపు పొందిన అసోసియేసన్ల ద్వారా బాడీ బిల్డర్లు విచ్చేసి పోటీల్లో పాల్గొన్నారు. విజేతలను రత్నాకర్ ప్రకటించారు. మిస్టర్ ఆంధ్ర-2023 విజేతగా విశాఖకు చెందిన జి.భాస్కర్ నిలిచి టైటిల్ చేజిక్కించుకున్నారు. రన్నర్‌గా కర్నూలుకు చెందిన కె.సుధీర్ నిలిచారు. టీమ్ ఛాంపియన్‌షిప్‌ను విశాఖపట్నం జిల్లా దక్కించుకుంది. ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన నేషనల్ బాడీ బిల్డర్ సిలపరశెట్టి బాబీని రత్నాకర్ శాలువతో ఘనంగా సత్కరించారు. విజేతలకు రత్నాకర్ బహుమతితో పాటు టైటిల్ ప్రదానం చేశారు. కార్యక్రమంలో భాగంగా అంతర్జాతీయ వ్యాయామ క్రీడాకారుడు బాడీ బిల్డర్ ఎన్ మారునాయుడు బాడీ బిల్డింగ్ శరీర సౌష్టవ ప్రత్యేక ప్రదర్శన ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. మాజీమంత్రి దాడి వీరభద్రరావు మారునాయుడును సత్కరించి వ్యాయామ క్రీడాకారులు మారునాయుడు క్రమశిక్షణ, కృషిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆయనలా ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ప్రేక్షకులు భారీగా తరలిరావడంతో ఆడిటోరియం కిక్కిరిసి పోయింది. ఈ కార్యక్రమంలో మాజీ ఒలింపియన్ మాణిక్యాలు, 80 వార్డు ఇన్‌ఛార్జి కొణతాల భాస్కరరావు, అసోసియేషన్ సభ్యులు శ్రీనివాసరాజు, ఎస్.డి గ్రూప్స్ అధినేత కాండ్రేగుల శ్రీరామ్, ముప్పన సుబ్రహ్మణ్యం, విల్లూరి శ్రీనివాసరావు, కోలపర్తి శ్రీను, బొడ్డేడ రామ సత్యనారాయణ, మళ్ల మహేష్, కర్రి మహాలక్ష్మి నాయుడు, అమరపల్లి కృష్ణాజీ, కాండ్రేగుల అజయ్, దొడ్డి సంతోష్, మళ్ల రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల వద్ద అధికారులను అడ్డుకున్న జనసేన, తెదేపా నేతలు



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలంటూ అంగన్వాడీ వర్కర్లు, ఆయాలు నిరసన, ధర్నా కార్యక్రమాలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలను తాళాలు పగలగొట్టి సచివాలయం ద్వారా స్వాధీన పరచుకొని బాలింతలకు, విద్యార్థినీ విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని ఆదేశించిన మేరకు సోమవారం రావికమతం గ్రామంలోని రెండు అంగన్వాడీ కేంద్రాల వద్ద మరియు గుడ్డిప సచివాలయం వద్ద సచివాలయం సిబ్బంది, సెక్రటరీ పాతల సత్యరావు, విఆర్ఓ మూర్తి, తదితర సిబ్బంది వెళ్ళి తాళాలు పగుల గొట్టేందుకు ప్రయత్నస్తుండగా అంగన్వాడి సెంటర్ వద్ద తెలుగుదేశం, జనసేన నాయకులు, కార్యకర్తలు అధికారులను అడ్డుకొని తాళాలు పగలగొట్టేందుకు నిరాకరిస్తున్నట్లుగా తెలిపారు. తమ పార్టీ పిలుపు మేరకు ఉమ్మడిగా జనసేన, తెదేపా కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని అడ్డుకుంటున్నామని తెలిపారు. హాజరైన అధికారులు ఎంపీ డీవో వెంకన్నబాబుకు ఫిర్యాదు చేయడంతో ఆయన హుటాహుటిన రావికమతం అంగన్వాడి కేంద్రం వద్దకు చేరుకున్నారు, ప్రభుత్వ నియమి నిబంధన ప్రకారంగా అంగన్వాడి కేంద్రాలు మూసి ఉండకూడదని తెరిచి ఉండాలని ధర్నా చేసుకోవడానికి మేము ఎటువంటి అభ్యంతరం తెలుపటం లేదని, అయితే తాళాలు తీసి ఇవ్వాలని లేదా పగలగొట్టి విద్యార్థినీవిద్యార్థులకు, బాలింతలకు పౌష్టిక ఆహారం అందించాలని, ఆలస్యం అయితే వాళ్ళు ఇబ్బందులకు గురవుతారని ఎంపీడీఓ వెంకన్నబాబు తెదేపా జనసేన నాయకులకు తెలిపారు. అయినప్పటికీ వాళ్ళు నిరాకరించడంతో చేసేదేమీ లేక అక్కడినుంచి అధికారులు నిష్క్రమించారు. ఈ కార్యక్రమంలో జనసేన వీర మహిళ కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, సర్పంచ్ మంగ మోది నాయుడు ఎంపీటీసీలు సూర్యనారాయణ, నాగేశ్వర రావు, తెలుగు యువత అధ్యక్షలు ఉప్పులూరి నాగేశ్వరావు, వార్డు మెబర్లు దండిపాటి నాగరాజు, అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు. ఇది ఇలా ఉండగా మేడివాడిలో అధికారులు అంగన్వాడి కేంద్రాల వద్ద ఎవరూ లేని సమయంలో వెళ్లి తాళాలు పగలగొట్టి అంగన్వాడి కేంద్రంన్ని స్వాధీన పరుచుకున్నారు. రేపటి నుంచి అంగన్వాడీ కేంద్రాల వద్ద వాలంటీర్లతో వంటలు చేయించి విద్యార్థినీవిద్యార్థులకు, బాలింతలకు పౌష్టికాహారం అందించేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నట్లుగా తెలిసింది.

## దివ్యాంగులు భగవత్ స్వరూపులు



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలంలో ప్రతీ ఒక్కరూ దివ్యాంగుల పట్ల మానవతా దృక్పథాన్ని కలిగి ఉండాలని స్థానిక మండలపరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం స్థానిక భవిత కేంద్రంలో నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఈనెల మూడవ తేదీన నిర్వహించాల్సిన దివ్యాంగుల దినోత్సవాన్ని మిచౌంగ్ తుఫాను కారణంగా సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్.పీ.డీ.వో శ్రీనివాసరావు మాట్లాడుతూ దివ్యాంగులు వికలత్వ భావనతో ఉండరాదని, ఆత్మస్థైర్యం, పట్టుదల, ప్రతిభతో రాణించాలని ఆయన తెలిపారు. దివ్యాంగులు ఎంతో మంది వివిధ రంగాల్లో రాణించి ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారన్నారు. దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం వివిధ పథకాలను అమలు చేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్థానిక మండల విద్యాశాఖాధికారి కె.నరేష్ మాట్లాడుతూ ఎవరూ అంగవైకల్యంతో బాధపడవలసిన అవసరంలేదని, ఆత్మన్యూనతా భావాన్ని పక్కన పెట్టి ఆత్మస్థైర్యంతో ముందడుగు వేస్తే సాధించలేనిది ఏమీ ఉండదన్నారు. అనంతరం వివిధ పాఠశాలలనుండి వచ్చిన దివ్యాంగ విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతులు మీదుగా ట్రై సైకిళ్ళు, ట్యాబ్‌లు, అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు, పాటలపోటీలను నిర్వహించి ఆకర్షణీయమైన ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలపరిషత్ విస్తరణాధికారి బి.సత్య నారాయణ, స్థానిక హైస్కూల్ హెచ్. ఎమ్. రాణీలలిత, స్పెషల్ ఎడ్యుకేటర్ షేక్ యాస్మిన్, ఉపాధ్యాయుడు ఎస్.వి.ఎస్.ఆచార్యులు, భవిత కేంద్రం ఉపాధ్యాయులు అరుణ, గౌరి తదితరులు పాల్గొన్నారు.

## జోస్‌అలుక్కాస్‌లో నిత్యరా వెడ్డింగ్ డైమండ్ జ్యుయెలరీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం సంపత్ వినాయక టెంపుల్ రోడ్‌లోని జోస్‌అలుక్కాస్ షోరూమ్‌లో నిత్యరా వెడ్డింగ్ డైమండ్ జ్యుయెలరీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డా.బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు మరియు వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అనిలా ప్రియ, మహిళలు, జోస్‌అలుక్కాస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గుడ్ మార్నింగ్ నార్త్ కార్యక్రమంలో భాగంగా 48,49వ వార్డులలో పర్యటించిన కె.కె రాజు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ ఉత్తర నియోజకవర్గం గుడ్ మార్నింగ్ నార్త్ కార్యక్రమంలో భాగంగా 48,49వ వార్డుల పరిధి ఊర్వశి జంక్షన్, బర్మా క్యాంప్, శ్రీనివాస నగర్ ప్రాంతాలలో ఈ రోజు డిప్యూటీ ఫ్లోర్ లీడర్, పార్టీ మండల అధ్యక్షులు అల్లు శంకరరావు, 48వార్డు ఇంచార్జ్ నీలి రవితో కలిసి విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయ కర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు క్షేత్ర స్థాయి పర్యటన చేశారు. ఈ సందర్భంగా 2కోట్ల 16లక్షల రూపాయలతో వ్యయంతో నూతనంగా ఊర్వశి జంక్షన్ నుండి బర్మా క్యాంప్, శ్రీనివాసనగర్, మధుసూదన నగర్ వరకు 40అడుగుల బీటీ రోడ్డు విస్తరణ పనులను పరిశీలించారు. స్థానికంగా ప్రజలను అడిగి సమస్యలు తెలుసుకొని వాటిని కూడా వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ భరణి, టీపీఓ విజయ్ కుమార్, ఏఈలు మోహన్, రాధిక, సాయినాథ్, డైరెక్టర్ రాయుడు శ్రీను, జిల్లా ప్రధాన కార్యదర్శి యం.లక్ష్మి, కర్రి రామారెడ్డి, రాజాన గంగరాజు, భూలోక, రుత్తల రాంబాబు, అప్పారావు, పి.పద్మా శంకర్, నరేష్, రాఘవులు, హేమంత్, జాన్సన్, భరత్, రాజేష్, సి.హెచ్ శ్రీను, సచివాలయం కన్వీనర్లు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

## అన్న సమారాధనను ప్రారంభించిన కాశి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో కొలువైన శ్రీ మోదకొండమ్మ అమ్మవారి పండగ మహోత్సవం సందర్భంగా సోమవారం భారీ అన్న సమారాధన జరిగింది. ఈ అన్న సమారాధన ప్రముఖ వ్యాపారవేత్త కోరుకొండ కాశి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 84వ వార్డు ఇన్చార్జ్ కోరుకొండ రాఘవ. కరణం శ్రీనివాసరావు, పాలిమేర భరణి, కోట్నీ కొండలరావు, ఈశ్వరరావు, కేతిరెడ్డి ప్రసాద్, మొగ్గ శ్రీను, కాయల ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సుబ్రహ్మణ్య షష్టి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక గవరపాలెంలో కొలువైన శ్రీ కామాక్షి ఆలయంలో సోమవారం సుబ్రమణ్య స్వామి వారి షష్టి సందర్భంగా ఆలయ మండపంలో స్వామివారికి పంచామృత అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణం ఘనంగా జరిగింది. కళ్యాణం గొల్తి అప్పారావు సత్య వేణి దంపతులు, గొల్తి సతీష్ ధనలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో జరిగింది.

ఈ కార్యక్రమంలో. విశ్వబ్రాహ్మణ సంఘ జిల్లా అధ్యక్షులు ముత్తుర్తి గంగారావు. పట్టణ సంఘం అధ్యక్షులు కోటి పల్లి జేజిబాబు, కార్యదర్శి కొమ్మోజి రాజు, కోశాధికారి పొన్నాడ వెంకట నర్సింహ ఆచారి పెదబాబు, విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ కాల్ సెంటర్ 1967ను వినియోగించుకోవాలి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): వినియోగదారుల హక్కులు, ఆహార, పౌరసరఫరాలు, వ్యవసాయ శాఖల సమస్యల పరిష్కారానికి ఇంటిగ్రేటెడ్ కాల్ సెంటర్ టోల్ ఫ్రీ నెంబర్ 1967 సేవలను వినియోగించుకోవాలని కన్స్యూమర్ ఆర్గనైజేషన్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కాండ్రేగుల వెంకటరమణ విజ్ఞప్తి చేశారు. శ్రీ గౌరీ గ్రంథాలయంలో జరిగిన వినియోగదారుల సంఘాల ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థ, బియ్యం కార్డు, గ్యాస్, పెట్రోల్ బంకులు, రైతు బజార్లు, తూనికలు కొలతల శాఖ, ఔషధ నియంత్రణ, హాల్ మార్కు, ఐఎస్ఐ వినియోగదారుల వ్యవహారాలకు సంబంధించి సమస్యల పరిష్కారానికి కాల్ సెంటర్ దిక్సూచిగా నిలుస్తుందన్నారు. వినియోగదారుల హక్కుల రక్షణ, చైతన్యం తీసుకురావడం ప్రధాన లక్ష్యాలుగా ఇంటిగ్రేటెడ్ కాల్సెంటర్ను రాష్ట్ర ప్రభుత్వం నెలకొల్పిందన్నారు. జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా 'ఈ-కామర్స్, డిజిటల్ వర్తకం శకంలో వినియోగదారుల రక్షణ' అంశంపై హైస్కూలు, కళాశాల స్థాయిలో నిర్వహిస్తున్న వ్యాసరచన, డిబేట్ పోటీల్లో విద్యార్థులు పాల్గొనాలని కోరారు. వినియోగదారుల చట్టం-2019 ద్వారా ఈ-కామర్స్ వినియోగదారులు నష్టపోయినా, మోసపోయినా న్యాయం, పరిహారం పొందవచ్చన్నారు. ఈ ఏడాది ఈ-కామర్స్ వినియోగదారుల హక్కులు, బాధ్యతలు, మోసాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వినియోగదారుల సంఘాలు విస్తృత అవగాహన కల్పించాలని కాండ్రేగుల వెంకటరమణ కోరారు. ఆరోగ్యానికి హాని కలిగించే వస్తువుల ప్రకటనల్లో భాగస్వాములయ్యే ఏజెంట్లను, సెలబ్రిటీలను సైతం శిక్షించే అవకాశం ఉంది. సమావేశంలో కన్స్యూమర్ రైట్స్ సేఫ్గార్డింగ్ సొసైటీ అధ్యక్షుడు రెడ్డి సత్యనారాయణ (పరవాడ), కన్స్యూమర్ ప్రొటెక్షన్ సొసైటీ అధ్యక్షుడు బి.వరహాల దొర (మాకవరం), వినియోగదారుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# వినతులను సకాలంలో పరిష్కరించాలి



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన వినతులను సకాలంలో పరిష్కరించాలని జాయింటు కలెక్టరు ఆర్. గోవిందరావు తెలిపారు. సోమవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జాయింటు కలెక్టరు ఆర్. గోవిందరావు, జిల్లా రెవిన్యూ అధికారి జె.వెంకటరావు, కె.ఆర్.సి.సి. డిప్యూటీ కలెక్టరు కేశవనాయుడులతో కలిసి ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ప్రజల నుండి వచ్చిన వినతుల పరిష్కారానికై సంబంధిత అధికారులతో మాట్లాడి సకాలంలో పరిష్కరించాలని తెలిపారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ప్రజలు సామాజిక, వ్యక్తిగత అంశాలపై 200 అర్జీలు అందజేసారు. పార్వతీపురం మండలం చలమవలస గ్రామానికి చెందిన సంబాన స్వామి నాయుడుకు 3,500 రూపాయలు విలువచేసే వినికిడియంత్రాన్ని జాయింటు కలెక్టరు ఆర్. గోవిందరావు అందజేసారు. కురుపాం మండలం బల్లేరుగూడ గ్రామంలో 70 కుటుంబాలు నివసిస్తున్నామని, రహదారి బాగోలేక వాహనాలు రావడానికి వెల్లడానికి చాలా ఇబ్బందిగా ఉందని, బల్లేరుగూడ జలగడ గ్రామం వరకు బీటీ రోడ్డు మంజూరు చేయాలని బిడ్డిక చందు దరఖాస్తు అందజేశారు.

పార్వతీపురం మండలం వెలుగవలస గ్రామానికి రావలసిన రేషన్ సరుకులు ములగ పంచాయతీ నుండి తెచ్చుకుంటున్నామని, దాని వలన మా పనులు సకాలంలో చేయలేకపోతున్నామని, మా రేషన్ డిపోని ములగ పంచాయతీ నుండి వేరు చేసి వెలుగవలస పంచాయితీలో ఇప్పించ వలసిందిగా గ్రామ సర్పంచ్ ఎం.దాలమ్మ మరియు గ్రామస్తులు అర్జీ అందజేశారు.

పార్వతీపురం మండలం చినబొండపల్లి గ్రామ పంచాయతీ రోడ్డు మీద దాదాపుగా 3 అడుగులు మెట్లు నిర్మాణం జరిపి ఉన్నారని, దాని వలన రాకపోకలకు ఇబ్బందిగా ఉందని, తగు చర్యలు తీసుకొని నిర్మాణం తొలగించాలని ఆర్.సూర్య నారాయణ దరఖాస్తు అందజేశారు.

పాలకొండ పట్టణానికి చెందిన వి.తవిటమ్మ బుక్కురు గ్రామంలో సర్వే నంబర్ 274-1,274-2,274-3 భూమి కలదని, 2001లో కొనుగోలు చేశామని, పాలకొండ మొబైల్ మేజిస్ట్రేట్ పంచనామాలో భూమి వేరొకరి పేరున గలదని నివేదిక సమర్పించారని, విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరారు.

పార్వతీపురం మండలం లక్ష్మీనారాయణ పురం గ్రామానికి చెందిన ఇ.నాగభూషణ రావు సర్వే నెంబర్ 384-2కెలో 98 సెంట్లు భూమి కలదని, ప్రభుత్వ రికార్డుల్లో వేరే వారు పేర్లు చూపిస్తుందని, తగు విచారణ జరిపించి మా భూములు మా పేరున ఆన్లైన్ చేయించాలని వినతి పత్రం సమర్పించారు.

పాలకొండ పట్టనానికి చెందిన పి.పవన్ డిగ్రీ పూర్తి చేసి ఉన్నానని, వికలాంగులు కోటాలో జాబ్ ఇప్పించాలని కోరారు.

పార్వతీపురం మండలం కొత్తవలస గ్రామానికి చెందిన గెడ్డపు సీతారత్నం జగనన్న గృహనిర్మాణం పథకం ద్వారా ఇంటి స్థలం మంజూరు చేయాలని కోరారు.

సాలూరు మండలం కుద్దాడవలస గ్రామానికి చెందిన చల్ల జోగారావు పిటిజి లోన్ మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు.

గరుగుబిల్లి మండలం రావివలస గ్రామ పంచాయతీలో పనిచేసిన అప్పటి ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ చేసినటు వంటి తప్పిదముల వలన రూ.1,96,232 రికవరీ చేయ వలసిందిగా బి.అప్పడు వినతి పత్రం సమర్పించారు.ఈ సమావేశంలో జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా పౌర సరఫరాల అధికారి ఆర్ శివ ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి రాబర్ట్ పాల్, బి. సి వెల్ఫేర్ అధికారి ఎస్. కృష్ణ, ఏ డి సర్వే కె. రాజకుమార్, జిల్లా ప్రణాళికా అధికారి పి. వీర రాజు, జిల్లా విపత్తు స్పందన అధికారి కె.శ్రీను వాస బాబు, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలి



రావికమతం, (విశాఖ సమాచారమ్): బియస్ రోడ్లు విస్తరణ లో భాగంగా మేజర్ పంచాయతీ కొత్తకోటలో జరుగుతున్న పనులను ప్రభుత్వ విప్ మరియు చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ పర్యవేక్షించారు. 1300 మీటర్ల మేర సిమెంట్ రోడ్డు అనగా కిలోమీటర్ పావు, సిమెంట్ రోడ్డు వేయుటకు నిర్ణయం జరిగింది.

మొత్తం రోడ్డు 60 అడుగులు అనగా అటు 30 ఇటు 30 అడుగుల రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులు, కాంట్రాక్టర్ మరియు కొత్తకోట గ్రామ పెద్దల మధ్య నిర్ణయం జరిగింది. ఇంత వరకు రోడ్డుకి ఇరుపక్కల ఉపాధి పొందుతున్న నాయి బ్రాహ్మణులు, పువ్వుల షాపులు. కూరగాయల షాపులు, చెప్పులు కుట్టే వాళ్ళు ఇలా అనేకమంది నిరాశ్రయులయ్యారు.

ఈ విషయాన్ని గమనించిన స్థానిక సీనియర్ నాయకులు గుమ్మడు సత్యదేవ్ శాసనసభ్యులకు విపులంగా కొంత వివరణ ఇచ్చారు. గ్రామంలో మండల పరిషత్ ఆధీనంలో ఉన్న రెండు ఎకరముల 80 సెంట్లు స్థలమును, రవి థియేటర్ దగ్గర ఉన్న 46 సెంట్లు మరియు ఇంతకుముందే పాడుబడిన షాపింగ్ కాంప్లెక్స్ ఇవన్నీ కలిపి పంచాయతీ తీర్మానం చేసి మండల తీర్మానం జిల్లా పరిషత్ తీర్మానం పంపి రాష్ట్ర ప్రభుత్వం నుండి జీవోను ఏర్పాటు చేసి దీనిని పంచాయతీ పాలకవర్గం దగ్గర హక్కులు కలిగి ఉండేలా ఏర్పాటు చేయాలని చెబుతూ, ఇప్పటికే శాసనసభ్యులు ధర్మ శ్రీ ఆదేశాలతో నాబార్డ్ ద్వారా రెండు కోట్ల రూపాయలతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి, ఉన్న వాటిని నిరాశ్రయులైన వారికి అద్దెకి ఇచ్చి, ఆ వచ్చిన అద్దెలతో ఏ నెలకు ఆనెల పారిశుధ్య కార్మికులకు జీతాలు చెల్లింపు చేయొచ్చని తెలిపారు. అన్ని రకాలుగా వెసులుబాటు అయ్యే విధంగా ఉంటుందని శాసన సభ్యునికి వివరించడం జరిగింది. దీనికి శాసనసభ్యులు ఆమోదం తెలియజేశారు. ఈ పర్యవేక్షణలో భాగంగా గ్రామ సీనియర్ నాయకులు డీసీఎంస్ డైరెక్టర్ గుమ్మడి సత్యదేవ, గ్రామ ప్రెసిడెంట్ కోన లోవరాజు, ఉప సర్పంచ్ పందల దేవా, ఎంపీటీసీ సభ్యులు పూడి దేవా, వైస్సార్సీపీ జిల్లా సోషల్ మీడియా కో -కన్వీనర్ దంట్ల నాగ సీత లక్ష్మి, వార్డు మెంబర్లు కొసిరెడ్డి శివాజీ, పూడి నాగరాజు, సచివాలయం కన్వీనర్లు కోట మహేష్, మళ్ళీ చిరంజీవి, కోసిరెడ్డి సత్య నారాయణ, వైస్సార్సీపీ కార్యకర్తలు, పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆరోగ్య శ్రీలో రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యం



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): వైయస్ఆర్ ఆరోగ్యశ్రీ అవగాహన, నూతన ఫీచర్స్తో విడుదల చేసిన అరోగ్యశ్రీ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లి నుండి ప్రారంభించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, పోలీస్ సూపరింటెండెంట్ విక్రాంత్ పాటిల్, శాసన సభ్యులు అలజంగి జోగారావు, పార్వతీపురం మునిసిపల్ అధ్యక్షులు బోను గౌరీశ్వరి హాజరయ్యారు.

ప్రభుత్వం వైయస్ఆర్ ఆరోగ్య శ్రీ పథకం క్రింద పరిమితిని రూ.25 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. వైయస్ఆర్ ఆరోగ్య శ్రీ కార్యక్రమంలో 3257 చికిత్సలను 2309 ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో కూడా పొందవచ్చని ఆయన చెప్పారు. హైదరాబాదు, చెన్నై, బెంగుళూరు వంటి ఇతర రాష్ట్రాల్లోని 136 కార్పొరేట్ ఆసుపత్రులలో సైతం వైద్యం పొందవచ్చని ఆయన చెప్పారు. ప్రతీ కుటుంబానికి ఆరోగ్య శ్రీ పథకం గూర్చి తెలియాలని ఆయన చెప్పారు. జగనన్న ఆరోగ్య సురక్ష జనవరి 1వ తేదీ నుండి రెండవ దశ ప్రారంభం అవుతుందని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రతీ మంగళవారం, శుక్రవారం వైద్య శిబిరాలు జరుగుతాయని, పట్టణ ప్రాంతాల్లో బుధవారం జరుగుతాయని చెప్పారు. వీటిపై సరైన పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఈ సందర్భంగా కొత్త ఆరోగ్య శ్రీ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బి. జగన్నాథ రావు, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా.బి. వాగ్దేవి, ఆరోగ్య శ్రీ జిల్లా సమన్వయ అధికారి డా కొయ్యాన అప్పారావు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆంగ్ల ఉపాధ్యాయురాలు పీవీఎం నాగ జ్యోతికి ఘన సత్కారం



రావికమతం, (విశాఖ సమాచారమ్): ఆంగ్ల ఉపాధ్యాయురాలు పీవీఎం నాగజ్యోతికి రావికమతం రోలుగుంట మండలాలకు సంబంధించిన ఇతర ఆంగ్ల ఉపాధ్యాయులు ఘన సత్కారం నిర్వహించారు.

ప్రతి నెల స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు జరుగుతూ ఉంటాయి. ఈనెల మేడివాడలో జరిగిన ఆంగ్ల భాషా స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో రావికమతం మరియు రోలుగుంట మండలాలకు సంబంధించిన అందరు ఆంగ్ల ఉపాధ్యాయులు హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని నాగజ్యోతి సాధించిన విజయాలను గుర్తిస్తూ (జాతీయ, అంతర్జాతీయ పథకాలు సాధించడం )ఘన సన్మానం చేయడం జరిగింది. ఆమె మా సహోపాధ్యాయులు కావడం ఎంతో అదృష్టమని పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు, మేడివాడ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఇటు విద్యా బోధన లోను, అటు ఉపాధ్యాయులకు ఇచ్చే అంతర్గత శిక్షణ కార్యక్రమాలలోనూ లోనూ, సేవా కార్యక్రమాలలోనూ, క్రీడల్లోనూ ఇలా వివిధ రంగాలలో రాణిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న ఉపాధ్యాయిని అని నాగజ్యోతిని అభినందించారు. అనంతరం నాగజ్యోతి మాట్లాడుతూ ఇంతటి ఘన సత్కారానికి చాలా ఆనందంగా ఉందని ఆమె తన ఆనందాన్ని మాటల్లో వర్ణించలేనని చెప్పారు.

విజయవాడ SCERT వారు నిర్వహించిన (TOEFL) పై శిక్షణ కార్యక్రమానికి కూడా ఉపాధ్యాయుని పి.వి.యం. నాగజ్యోతి హాజరు కావడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రాథమిక స్థాయి నుంచి నిర్వహిస్తున్న ఈ టోఫెల్ అనే అంశంపై మండల స్థాయి, జిల్లా స్థాయిలోని ఉపాధ్యాయులకు కూడా నాగజ్యోతి శిక్షణ ఇవ్వబోతున్నారు.

# అనకాపల్లిలో ఆర్డీఓ కార్యాలయాన్ని ముట్టడించిన అంగన్వాడీ వర్కర్లు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి రెవెన్యూ డివిజన్ పరిధిలోని అంగన్వాడీ వర్కర్లు తమ సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున ఉద్యమించారు. సోమవారం సి.ఐ.టి.యు ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో అంగన్వాడీ వర్కర్లు అనకాపల్లి తరలివచ్చి నిరసనలు చేపట్టారు. తమ డిమాండ్లు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతూ భారీ ఎత్తున ర్యాలీ పట్టణంలో నిర్వహించారు. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఉన్న సిపిఎం కార్యాలయం నుంచి ర్యాలీ నెహ్రూ చౌక్ ఆర్డీఓ కార్యాలయం వరకు సాగింది. డిమాండ్స్ పై ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయానికి చేరుకున్న అంగన్వాడీలు నిరసనలతో ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడించారు.

ఈ సందర్భంగా అంగన్వాడి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగ శేషు మీడియాతో మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా న్యాయమైన పోరాటం చేస్తున్నామన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం 26,000 కనీస వేతనం చెల్లించాలని స్పష్టం చేశారు. అలాగే గ్రాట్యుఇటీని అమలు చేయాలన్నారు. మినీ వర్కర్లని మెయిన్ వర్కర్లుగా గుర్తించాలన్నారు. అంగన్వాడి చనిపోతే వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలన్నారు. ప్రభుత్వం రిటైర్మెంట్ బెనిఫిట్ కల్పించి చివరి వేతనంలో సగం పెన్షన్గా ఇవ్వాలని కోరారు. చర్చలు పేరుతో రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమ్మెను విచ్ఛిన్నం చేస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చర్చలకు పిలిచి బెదిరింపులకు పాల్పడుతోందని దుయ్యబట్టారు. ప్రభుత్వం దిగివచ్చి తమ డిమాండ్లను పరిష్కరించే వరకు మా ఉద్యమాన్ని కొనసాగిస్తామని, అంతేకాక మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు, సిఐటియు నాయకులు, పెద్ద సంఖ్యలో అంగన్వాడి వర్కర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తోంది



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): కసింకోట మండలంలో ఉన్న తేగాడ ఏపీ రెసిడెన్షియల్ ప్రభుత్వ పాఠశాలను, జోగారావుపేట గ్రామాలలో అనకాపల్లి వైసిపి పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాస్ రూమ్స్, ఫర్నిచర్, పిల్లలకు అందించిన పాఠ్య పుస్తకాలు, త్రాగునీరు, వసతి మరియు ఇతర సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులతో మాట్లాడి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో రత్నాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్యార్థులకు పాఠశాలలో నాడు నేడు పథకం కింద అనేక వసతులను కల్పించడం జరిగిందన్నారు. ఈ కల్పించిన వస్తువులన్నీ పాఠశాల యాజమాన్యం సక్రమంగా వినియోగించు కుంటున్నదని విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారని ఉపాధ్యాయులను అభినందించారు. ఇక్కడ ఉన్న వసతుల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఇక్కడ విద్యార్థులు జగనన్న అమ్మఒడి, జగనన్న విద్యా కానుక వంటి పథకాలు అందరికీ అందుతున్నవని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకాలను ఉపయోగించుకొని విద్యార్థులు తమ ఉన్నత భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని విద్యార్థులకు హితవు పలికారు. తదుపరి జోగారావుపేట గ్రామంలో రత్నాకర్ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో గల చెరకు రైతుల యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సంవత్సరం చెరకు దిగుబడి బాగా తగ్గిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు నిర్వహిస్తున్న బెల్లం గానుగాటను స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వేగి దొరబాబు, లోవా అప్పారావు, భజవడ రాజు, భాస్కర్ అల్లం మాణిక్యం, కొత్తపల్లి నూకరాజు, ఎన్. గోపాల్, ఏ. ఎస్. ఆర్ కుమార్, ఏం సత్తిబాబు, ఎస్. రాము, ఏం శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# 2024 క్యాలెండర్ ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం



దేవరాపల్లి, (విశాఖ సమాచారమ్): మండలంలోని తారువ క్యాంపు కార్యాలయంలో గ్రేటర్ విశాఖ వెలమ సంక్షేమ సంఘం నూతన సంవత్సర (2024) క్యాలెండర్ను డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంక్షేమ సంఘం అధ్యక్షులు చలుమూరి నాయుడు బాబు మంత్రిని ఘనంగా సన్మానించి, ఈనెల 24న జరగనున్న వన సమారాధన మహోత్సవానికి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సూరెడ్డి సత్యనారాయణ, ద్వారపురెడ్డి కృష్ణ, ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్, జాయింట్ సెక్రెటరీ మడక ఈశ్వరరావు, డా॥ రంధి రామునాయుడు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ "స్పందన" కార్యక్రమానికి 45 ఫిర్యాదులు




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రజా సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించ వలసిందిగా సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం చేయవలసిందిగా జిల్లా ఎస్పీ కేవీ మురళీకృష్ణ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. "స్పందన" ఫిర్యాదులపై తీసుకున్న చర్యలపై నిర్ణీత సమయంలో నివేదికను అందించాలని అధికారులకు ఎస్పీ సూచించారు.

సోమవారం పోలీసు స్పందన కార్యక్రమానికి అందిన 45 ఫిర్యాదులలో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు మరియు చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయి. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక "స్పందన" కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యదు దారుల నుండి అర్జీలను స్వీకరించి, ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఫిర్యాదుదారులు సమస్యలను ఎస్పీ ముందు స్వేచ్ఛగా విన్నవించుకోగా, ఆయన సానుకూలంగా స్పందించి, సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అదనపు అదనపు ఎస్పీ (క్రైమ్స్) పి.సత్యనారాయణ రావు ఎస్సై బి.లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.




# ఆరోగ్యశ్రీ పథకంలో రూ.25 లక్షల వరకు చికిత్స



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** డాక్టర్.వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకంలో ఇకపై రూ.25 లక్షల వరకు చికిత్స పొందవచ్చని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. అలాగే కుటుంబంలోని ఒక్కరైనా ఆరోగ్యశ్రీ యాప్‌ను తప్పక తమ ఫోన్‌లోనికి డౌన్లోడ్ చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కుటుంబంలో ఎవరికైనా అనారోగ్య సమస్య ఎదురైనా దురదృష్టవశాత్తు ప్రమాదానికి గురైనా ఆరోగ్యశ్రీ పథకంలో ఉచితంగా చికిత్స పొందవచ్చునని చికిత్సకు అయ్యే ఖర్చు రూ.25 లక్షల వరకు ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ఇప్పుడు ఆరోగ్య శ్రీ ద్వారా క్యాన్సర్ గుండె మార్పిడి చికిత్సలు కూడా చేయడం జరుగుతుందన్నారు. ఆరోగ్యశ్రీలో ఉచిత వైద్యం పొందడం మరింత సులభతరం చేయడం జరిగిందని, 104 కాల్ సెంటర్, హెల్త్ క్లినిక్, ఫ్యామిలీ డాక్టర్ ద్వారా ఆరోగ్యశ్రీ సేవలు పొందవచ్చు అన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ఏఎన్ఎం ఆశా వర్కర్లు ఆరోగ్యశ్రీ యాప్ ను డౌన్లోడ్ చేస్తారని చెప్పారు. ఆరోగ్యశ్రీ కార్డు ఇప్పుడు స్మార్ట్ కార్డుగా రూపొందించడం జరిగిందని అందులో కార్డుదారుడి ఆరోగ్య విషయాలు అన్నీ ఉంటాయని చెప్పారు. ప్రభుత్వం ఇప్పుడు ఆరోగ్య ఆసరా పథకాన్ని కూడా ప్రారంభిస్తున్నదని, ఆరోగ్యశ్రీ పథకంలో వైద్యం పొంది డిశ్చార్జ్ అయిన తరువాత విశ్రాంత సమయంలో జీవనోపాధి కోల్పోయే పరిస్థితి కలగకుండా ఉండేందుకు రూ. 5వేలు వరకు ఆర్థిక సహాయం బ్యాంకు ఖాతా ద్వారా అందిస్తారని చెప్పారు. ఈ పథకంలో 1519 రకాల చికిత్సలకు ఈ సహాయం వస్తుందన్నారు. అంతేకాకుండా ఆరోగ్యశ్రీ సేవలు సంతృప్తికరంగా లేకపోయినట్లయితే ఫిర్యాదు చేసుకునే అవకాశాన్ని కూడా కల్పిస్తున్నారని చెప్పారు. వైద్యం పొందే సమయంలో ఆరోగ్య మిత్ర కానీ హాస్పిటల్ వారు గానీ మరెవరైనా లంచం అడిగితే 14400 నంబర్‌కు ఫోన్‌చేసి ఫిర్యాదు చేయవచ్చని వెల్లడించారు. అంతకుముందు జిల్లా ఎస్పీ కె.వి మురళీకృష్ణతో కలిసి ఆయన ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. తరువాత ఆరోగ్యశ్రీ సేవలను గూర్చి తెలియజేసే ఫోల్డర్ విడుదల చేశారు. డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఏ.హేమంత్ గ్రామ వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి మంజులవాణి డి.ఎల్.ఓ డాక్టర్ బాలాజీ డీఎన్ఎంఓ డాక్టర్ కిషోర్ కుమార్, నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్, అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎం.వి.ఆర్ యువసేన నేతృత్వంలో మహిళా సమ్మేళన కార్యక్రమం

## మహిళలకు నిత్యావసర సరుకులు పంపిణీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** యలమంచిలి నియోజక వర్గం అచ్యుతాపురం మండలం కొండకర్ల గ్రామంలో ఎం వి ఆర్ యువసేన నేతృత్వంలో మహిళా సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దీనికి ముఖ్య అతిథిగా ముత్యాల గార్మెంట్స్ ఇండస్ట్రీస్ అధినేత ముత్యాల వెంకటేశ్వరరావు తనయుడు ముత్యాల సతీష్‌బాబు పాల్గొన్నారు. దీనిలో భాగంగా, స్థానిక మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు నిత్యవసర వస్తువులను ముత్యాల సతీష్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అదే విధంగా దివ్యాంగులకు కూడా సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంజా బాబు మాట్లాడుతూ, ఎంవిఆర్ ట్రస్ట్ అనేది జిల్లావాసులకు ఒక వరమని, నాన్నగారు మన ప్రాంత వాసులను, తన కుటుంబ సభ్యులుగా భావించి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని, వాటి కొరకు మీరు అందిస్తున్న సహాయ సహకారాలకు ధన్యవాదాలన్నారు. నిత్యం ప్రజలతో మమేకమై, మనందరి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ మనకి అండదండలగా నిలుస్తున్నానని మీరందరూ ఆశీర్వదించాలని కోరారు. అతి త్వరలో రాజకీయ రంగ ప్రవేశం చేయబోతున్న నాన్నకి మీయొక్క సపోర్ట్ కావాలన్నారు. ఎం.వి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న అంబులెన్స్ సర్వీసులు, ఉచిత నిత్య తీర్థయాత్రలు, మెడికల్ క్యాంపులో వంటివి మీ యొక్క ఆదరా భిమానులతో నిరంతరం కొనసాగుతున్నాయన్నారు. ఎం వి ఆర్ సేవలు అమోఘమని స్థానిక మహిళలు ప్రశంసించారు. ఈ మేరకు సతీష్ బాబును స్థానిక మహిళలు, గ్రామ పెద్దలు ఘనంగా సత్కరించారు. ఈ మేరకు వారికి కూడా సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, అధిక సంఖ్యలో మహిళలు, గ్రామ పెద్దలు, ఎం.వి.ఆర్ ట్రస్ట్ సభ్యులు, యువసేన సభ్యులు, సంజుబాబు టీంతో పాటు చుట్టుపక్కల గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అగ్రిగోల్డ్ బాధితులకు ఇచ్చిన హామీ నెరవేర్చాలి




**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలోని అగ్రిగోల్డ్ బాధితులకు ఇచ్చిన హామీలను అమలు జరిపించ మని తుది సారిగా విజ్ఞప్తి చేస్తున్నామని అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఈవి నాయుడు అన్నారు. ఈమేరకు ఆయన పలువురు అగ్రిగోల్డ్ బాధితులతో కలసి స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ కూడలి నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు పార్వతీపురం మన్యం జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు గెంబలి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ స్పందనలో పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఈవి నాయుడు మాట్లాడుతూ విజయవాడ కేంద్రంగా 1995 నవంబర్ 9వ తేదీన అవ్వా వెంకట రామారావు, ఆయన సోదరులు, మరికొందరితో అగ్రిగోల్డ్ కంపెనీ స్థాపించబడినదని, ఎనిమిది రాష్ట్రాలలో 32 లక్షలకు పైగా కస్టమర్ల నుండి పలు స్కీముల పేరున సుమారు రూ.7,500 కోట్లను వసూలు చేసి కుట్ర పూరితంగా బోర్డు తిప్పేశారన్నారు. ఒక్కొక్క సోదరుడు 500 నుండి 1000 కోట్ల రూపాయలకు పైగా బినామీల పేర్లతో ఆస్తులు పెట్టుకున్నారని, కొన్ని వేల కోట్ల ఆస్తులు కంపెనీ బినామీ ఆస్తులుగా, సీనియర్ మార్కెటింగ్ డైరెక్టర్ల పేరున, వారి అనుయాయుల పేరున దాచుకున్నారని, యాజమాన్యపు దొంగలు విజయవాడ, హైదరాబాదు లలో దర్జాగా బ్రతుకు తున్నారని, బాధితులు మాత్రం రోజూ చచ్చి బ్రతుకుతున్నారని అన్నారు. యాజ మాన్యపు మాటలు నమ్మి పాక్షిక ఉపాధిగా ఏజెంట్లుగా చేరి సొంత డబ్బుతో పాటు బంధువులు, స్నేహి తులు, ప్రజలతో వేలాదికోట్లను కంపెనీలో డిపాజిట్లు చేయించా మన్నారు. భూములు, ఇంటిస్థలాలు తదితర వ్యాపారాల పేరుతో కట్టించిన డబ్బే నేటి కంపెనీ ఆస్తులుగా, వారి కుటుంబ సభ్యుల వ్యక్తిగత ఆస్తులుగా ఉన్నాయని, రాష్ట్రంలో ఇంకా సుమారు 12 లక్షలమంది కస్టమర్లకు రావలసిన రూ. 3,080 కోట్లు ముఖ్యమంత్రి ఖచ్చితమైన నిర్ణయం తీసుకుంటే నెల రోజుల్లో ఇప్పించగలరని నమ్ముతున్నా మన్నారు. అగ్రిగోల్డ్ బాధితులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకొనునట్లు విస్పష్ట మైన ప్రకటన చేసి, నిధులు కేటాయింపు చేయాలని, అటాచ్ చేసిన అగ్రిగోల్డ్ ఆస్తులలో ప్రభుత్వ అవసరాలకు, పలు శాఖల అవసరాలకు ఉపయోగపడే హాయ్ లాండ్, యారాడ టూరిస్ట్ కేంద్రం, భూములు, భవనాలు, విద్యుత్ ప్లాట్లు, పట్టణాలలోని విలువైన స్థలాలు, ప్రజా అవసరాలకు ఉపయోగ పడగలిగిన అన్ని రకాల ఆస్తులను ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆ మొత్తాలను బాధితులకు చెల్లించాలని, ముఖ్యమంత్రి ప్రతిపక్ష నాయకుని హోదాలో 2017 మార్చి 23న ఆమరణ దీక్షాపరులకు నిమ్మరసం ఇచ్చి దీక్షలు విరమింప చేసిన సందర్భంగా తన ప్రభుత్వం వచ్చాక మరణించిన బాధిత కుటుంబాలకు పది లక్షల ఎక్స్‌గ్రేసియా పూలలో పెట్టి ఇంటికి పంపిస్తానని చేసిన వాగ్దానం మేరకు తక్షణం ఎక్స్‌గ్రేసియా చెల్లించి మరణించిన వారి బిడ్డలను, కుటుంబాలను ఆదుకోవాలని, చెక్ బౌన్స్ అయిన ఖాతాదారులకు, సిఆర్ స్లిప్పులు ఉన్న ఖాతాదారులకు యుద్ధ ప్రాతిపదికన చెల్లింపులు చేయించి న్యాయం చేయాలని, సమర్థ యువ ఐపిఎస్ అధికారి నేతృత్వంలో స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్.పి.వి) ని ఏర్పాటు చేసి కంపెనీ చేసిన పలు మోసాల కారణంగా బాధితులు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను పరిష్కరించాలని, డిపాజిటర్స్ ప్రొటెక్షన్ యాక్ట్ కింద ఉన్న ఏలూరు స్పెషల్ కోర్టు పరిధిలో ఒక్క ఇతర కేసులన్నీ అగ్రిగోల్డ్ కేసుకు మాత్రమే రోజువారి విచారణ జరిపించి త్వరితగతిన పరిష్కరించాలని, ఈ కోర్టు పరిధి నుండి తప్పించాలని, అగ్రిగోల్డ్ కంపెనీ ఆస్తులు అన్నిటికీ ప్రభుత్వం పూర్తి స్థాయి రక్షణ కల్పించాలని, వాటిపై వచ్చే ఆదాయాన్ని కోర్టుకు లేక ఎస్.పి.వికి జమ చేయించాలని, అవ్వా సీతారామారావు తదితరులు అమ్ముకున్న లేక దాచుకున్న ఆస్తులన్నిటిని ప్రభుత్వమే స్వాధీనం చేసుకోవాలని, కంపెనీ తప్పుడు పనులకు సహకరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, అగ్రిగోల్డ్ గ్రూప్ ఆఫ్ కంపెనీలు పలు స్కీముల పేరుతో విక్రయించిన ఇంటి స్థలాలు, అపార్ట్మెంట్ ప్లాట్లు, వ్యవసాయ భూములు కొన్నవారికి తక్షణమే రిజిస్ట్రేషన్ చేయించి పూర్తి హక్కులు కల్పించాలని, కొంతమొత్తాల్లో చెల్లించిన వారికి మిగిలిన సొమ్ము కట్టించుకుని రిజిస్ట్రేషన్ చేయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలకు రెండున్నర లక్షల కోట్లను ఉచితంగా అందించడాన్ని అభినందిస్తున్నామని, 40 లక్షలకు పైగా ఓట్లు సామర్థ్యం గల అగ్రిగోల్డ్ బాధితులకు ప్రభుత్వం అడ్వాన్స్ చేసి వడ్డీతో పాటు డిపాజిట్లు చెల్లించాలని, కంపెనీ ఆస్తుల నుండి ప్రభుత్వం తదుపరి జమ చేసు కొనమని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో అగ్రిగోల్డ్ బాధితులు, నాయకులు పాల్గొన్నారు.

Sugar Free Fitearly | నడివయస్కులకు దివ్య శక్తి ఫిట్ ఎర్లీ | थकावट से सत्वर उपसमन फिट एर्ली

వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?

మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?

దిగులు చెందకండి.

"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.

సోయప్రోటీన్, వే ప్రోటీన్, బ్రాహ్మి, హరితకి, సీ భక్తారన్, శొంఠి, తులసి, అశ్వగంధ

తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ఠ వన మూలిక సమ్మిళితమైన "ఫిట్ ఎర్లీ" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరీక్షించబడి సంతృప్తి కం మైన ఫలితాలను ప్రకటించు కోబడిన ఉపాహారం



ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి
ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179
ఈ-మెయిల్: surampudi43@gmail.com

HERBINDO LABS PRIVATE LIMITED ® HEALTH AND HAPPINESS
Compli

HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa,
Street No 16,
Amberpet, Hyderabad - 500013,
Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Pardwada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676